

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | శుక్రవారం 18-10-2024 | సంపుటి - 21 | సంచిక -183 | రూ : 4 | పేజీలు: 8





2లో

## హర్యానా..
## సీఎంగా సైనీ ప్రమాణం

- కార్యక్రమానికి ప్రధాని మోదీ, అమిత్ షా హాజరు
- ఎన్డీయే కూటమికి చెందిన18 మంది సీఎంలు కూడా
- పేదల సంక్షేమానికే ప్రాధాన్యం: సీఎం సైనీ
- ఈ ప్రభుత్వం సుపరిపాలన, అనుభవాల కలయిక: మోదీ

# అక్టోబర్ 23న కరెంటు చార్జీలపై బహిరంగ విచారణ

- ఇప్పటికే ఈఆర్‌సీకి ప్రతిపాదనలు అందించిన డిస్కంలు
- ఏఆర్‌ఆర్‌పై పబ్లిక్ హియరింగ్
- విచారణ పూర్తయ్యాకఈ నెలాఖరుకు నిర్ణయం ప్రకటించనున్న ఈఆర్ సీ

హైదరాబాద్ : విద్యుత్ పంపిణీ సంస్థలు ప్రతిపాదించిన విద్యుత్ టారిఫ్ ప్రతిపాదనలపై విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్సీ) ఈ నెల 23న బహిరంగ విచారణ చేపట్టనుంది. విద్యుత్ పంపిణీ సంస్థలు సదరన్ డిస్కం, నార్తర్న్ డిస్కంలు 202425 నుంచి 202829 వరకు సమగ్ర ఆదాయ ఆవశ్యకత (అగ్రిగేట్ రెవెన్యూ రిపోర్ట్ (ఏఆర్ఆర్)) కు సంబంధించిన ప్రతిపాదనలను ఈఆర్సీకి పంపించాయి. 202425 ఆర్థిక సంవత్సరంలో రూ.5818 కోట్లు, 202526లో రూ.6,682 కోట్లు, 202627లో రూ.8,576 కోట్లు, 2027 28లో రూ.9,914 కోట్లు, 202829లో రూ.11,334 కోట్లు అవసరం అవుతాయని హైదరాబాద్ కేంద్రంగా ఉన్న సదరన్ డిస్కం ప్రతిపాదించింది. వరంగల్ కేంద్రంగా ఉన్న నార్తర్న్ డిస్కం.. 202425 ఆర్థిక సంవత్సరంలో రూ.3892 కోట్లు, 202526లో రూ.4,349 కోట్లు, 2026 27లో రూ.5,460 కోట్లు, 202728లో

తరువాయి 2లో




# హసీనాపై అరెస్ట్ వారెంట్

- నవంబర్ 18లోగా హాజరు పరచాలని ఐసీటీ ఆదేశం

ఢాకా, అక్టోబర్ 17: బంగ్లాదేశ్ అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ (ఐసీటీ) ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనాపై గురువారం అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడినందుకు ఆమెతో పాటు మరో 45 మందిపై ట్రిబ్యునల్ అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. వారెంట్లు జారీ అయిన వారిలో హసీనా పార్టీ అవామీ లీగ్ అగ్ర నేతలు ఉన్నట్టు

తరువాయి 2లో





## అక్టోబర్ 23న రాష్ట్ర కేబినెట్ భేటీ

- మూసీ నిర్వాసితులను ఆదుకునేందుకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించే అవకాశం
- కొత్త రెవెన్యూ చట్టం ముసాయిదాకు ఆమోదం తెలిపే చాన్స్
- రైతు భరోసా విధివిధానాలపై చర్చించనున్న కేబినెట్

2లో

## ఎన్డీయే వ్యతిరేక శక్తులను ఓడిద్దాం!

- పేదలకు సాధికారతే కర్తవ్యం.. ఎన్డీయే భేటీలో మోదీ
- వచ్చే ఏడాది 'రాజ్యాంగ అమృత మహోత్సవం'
- హరియాణాలో ప్రత్యేకంగా సమావేశమైన ఎన్డీయే కూటమి
- చంద్రబాబుకు కీలక ప్రాధాన్యం..
- ఆయన సూచన మేరకే భేటీ

2లో



# ఇక 60 రోజులే ..

- రైలు టికెట్ బుకింగ్ గడువు కుదింపు
- 1 నుంచి కొత్త నిబంధన అమలులోకి

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 17 : రైలు టికెట్‌ను ముందుగానే బుక్ చేసుకునే గడువును 60 రోజులకు తగ్గిస్తూ రైల్వేశాఖ నిర్ణయం తీసుకుంది. నవంబరు 1 నుంచి ఇది అమల్లోకి వస్తుంది. ప్రస్తుతం ఈ బుకింగ్ సమయం 120 రోజుల వరకు ఉంది. రిజర్వేషన్ నాలుగు నెలల ముందు చేసుకునే కంటే రెండు నెలల ముందు చేసుకోవడం ప్రయాణికులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని రైల్వే వర్గాలు పేర్కొంటున్నాయి. టికెట్ బుకింగ్‌కు 120 రోజుల వ్యవధి ఉండటం వల్ల ప్రయాణ ప్రణాళికలో మార్పులు జరిగి ప్రయాణికులకు ఇబ్బందులు

తరువాయి 2లో




# కాటేసిన కల్తీ మద్యం!

- బిహార్‌లో ఒక్కరోజే 20 మంది మృతి
- 4 రోజుల్లో మొత్తం 36 మరణాలు..
- మరో 40 మంది పరిస్థితి విషమం

న్యూఢిల్లీ, అక్టోబరు 16: దేశాన్ని పేదరికం వెంటాడుతూనే ఉంది. తాజాగా 2024 ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం దేశంలో 12.9 కోట్ల మంది ప్రజలు దుర్భర పేదరికంలోనే బతుకీడుస్తున్నారు. వీరి ఆదాయం రోజుకు రూ.181 కన్నా తక్కువగా ఉందని నివేదిక పేర్కొంది. అయితే, 1990లో 43.1 కోట్ల మంది పేదలు ఉండగా వీరి సంఖ్య తగ్గుతూ వచ్చిందని తెలిపింది. 2021 నాటికి 3.8 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడినట్టు ప్రపంచ

తరువాయి 2లో






## హైడ్రా ఫోకస్..
## ఇక ఫుట్‌పాత్ ఆక్రమణలపై..

- నగరంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారంపై హైడ్రా దృష్టి
- రహదారులు, ఫుట్‌పాత్‌లపై ఆక్రమణల తొలగింపునకు స్పెషల్ డ్రైవ్
- ముందే సమాచారమిచ్చి చర్యలు తీసుకుంటామన్న రంగనాథ్

2లో

# భావోద్వేగ భవన్.. భరోసా సదన్..



- బీఆర్ఎస్ ఆఫీస్‌కు క్యూకడుతున్న బాధితులు
- ఒక్కరోజే తరలివచ్చిన నాలుగు వర్గాలు
- ఎప్పటికైనా ఆదుకునే నేస్తం బీఆర్ఎస్సే
- అన్నివేళలా అండగా ఉంటామన్న కేటీఆర్

హైదరాబాద్, అక్టోబర్ 17 ఉద్యమ సమయంలో తెలంగాణ ఆకాంక్షల సౌధంగా నిలిచిన తెలంగాణభవన్.. నేడు ప్రజల కష్టాలను

తరువాయి 2లో

# కొత్త ప్రభుత్వం ఓ అద్భుత మిశ్రమం: మోదీ

(మొదటిపేజీ తరువాయి)

హర్యానా కొత్త ప్రభుత్వానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలియజేశారు. సీఎం నాయబ్ సింగ్ సైనీ, ఆయన మంత్రివర్గ సహచరులను అభినందించారు. హర్యానా కొత్త టీం సుపరిపాలన, అనుభవంతో కూడిన అద్భుత మిశ్రమమని ప్రశంసించారు. సైనీ ప్రభుత్వం హర్యానా ప్రజల కలలను సాకారం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధిని కొత్త శిఖరాలకు తీసుకెళ్తుందన్నారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం పేదలు, రైతులు, యువకులు, మహిళలతో పాటు అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి చేస్తుందని తాను విశ్వసిస్తున్నట్లు పేర్కొంటూ మోదీ ట్వీట్ చేశారు.

**సైనీకి 30 ఏండ్ల రాజకీయ అనుభవం**

ఓబీసీ వర్గానికి చెందిన సైనీ 1970 జనవరి 25న అంబాలాలో జన్మించారు. అంబేద్కర్ బీహార్ విశ్వవిద్యాలయం, చరణ్ సింగ్ విశ్వవిద్యాలయం నుంచి తన డిగ్రీ, న్యాయ పట్టాలను పొందారు. 1996 నుంచి బీజేపీ హర్యానా యూనిట్‌లో చురుకుగా పనిచేస్తున్నారు. 2002లో పార్టీ యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. మొదటిసారిగా 2014లో నరైంఘర్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.

2016లో ఖట్టర్ కేబినెట్‌లోకి ప్రవేశించారు. 2019 కురుక్షేత్ర లోక్‌సభ నుంచి పోటీచేసి గెలిచారు. అప్పటి నుంచే ఆయనకు పార్టీలో ప్రాముఖ్యత పెరిగింది. 2023 అక్టోబర్‌లో హర్యానా బీజేపీ చీఫ్‌గా నియమితులయ్యారు. 2024 మార్చి 12న సైనీ తొలిసారి సీఎంగా ప్రమాణం చేశారు. ఇక ఇటీవల జరిగిన హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తారుమారు చేస్తూ బీజేపీ అనూహ్య విజయాన్ని అందుకుంది. మొత్తం 90 సీట్లల్లో 48 సీట్లు గెలిచి వరుసగా మూడో సారి అధికారం దక్కించుకుంది. అనంతరం సీఎం ఎంపికపై జరిగిన చర్చల్లో పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకువచ్చిన సైనీ వైపే అంతా మొగ్గు చూపారు. బుధవారం జరిగిన బీజేపీ శాసనసభా పక్ష భేటీలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాజీ సీఎం మనోహర్ లాల్ ఖట్టర్, సీనియర్ నేత అనిల్ విజ్ ఆయన పేరును ప్రతిపాదించగా సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ నేపథ్యంలో గురువారం సైనీ ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది.

**హామీలన్నీ అమలు చేసి తీరుతం**

ప్రమాణ స్వీకారం అనంతరం సీఎం నాయబ్ సింగ్ సైనీ మీడియాతో మాట్లాడారు. ప్రధాని మోదీ నాయకత్వంలో హర్యానాను శరవేగంగా అభివృద్ధి చేసేందుకు బీజేపీ కొత్త ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. "మోదీ ప్రభుత్వ విధానాలపై హర్యానా ప్రజలకు విశ్వాసం ఉందన డానికి అసెంబ్లీ ఎన్నికల ఫలితాలే నిదర్శనం. బీజేపీ 'సంకల్ప్ పత్ర (మేనిఫెస్టో)'ను పూర్తిగా అమలుచేస్తం. ర్యానా బీజేపీ ప్రకటించిన 2014 సంకల్ప్ పత్రను, 2019 సంకల్ప్ పత్రను చూడండి. రెండు పర్యాయాల్లో మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలను పూర్తిగా అమలు చేశాం. ఇప్పుడు కూడా 2024 సంకల్ప పత్రాన్ని మా ప్రభుత్వం కచ్చితంగా అమలు చేస్తుంది. రాష్ట్రంలో బీజేపీ పూర్తి మెజారిటీతో మూడవసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. సుపరిపాలన, సమానత్వం, పేదల సంక్షేమం కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తం" అని సైనీ చెప్పారు.

## హర్యానా సీఎంగా సైనీ ప్రమాణం

చండీగఢ్: హర్యానా కొత్త సీఎంగా నాయబ్ సింగ్ సైనీ (54) రెండోసారి ప్రమాణ స్వీకారం చేశారు. గురువారం చండీగఢ్ సమీపంలోని పంచకుల పరేడ్ గ్రౌండ్‌లో గవర్నర్ బండారు దత్తాత్రేయ సైనీతో ప్రమాణం చేయించారు. ఇద్దరు మహిళలతో సహా 13 మంది ఎమ్మెల్యేలు కూడా మంత్రులుగా ప్రమాణం చేశారు. అనిల్ విజ్, క్రిషన్ లాల్ పన్వార్, రావ్ నర్బీర్ సింగ్, మహిపాల్ దండా, విపుల్ గోయెల్, అరవింద్ కుమార్ శర్మ, శృతి చౌదరి (మహిళ), శ్యామ్ సింగ్ రాణా, రణబీర్ సింగ్ గాంగ్వా, క్రిషన్ బేడీ, గౌరవ్ గౌతమ్, ఆర్తి సింగ్ రావు (మహిళ), రాజేశ్ నగర్ లతో హర్యానా కొత్త కేబినెట్ ఏర్పడింది. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీతో పాటు కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ, రాజీవ్ రంజన్ సింగ్, ఏపీ సీఎం చంద్రబాబు, ఎన్డీయే కూటమి పాలిత రాష్ట్రాల సీఎంలు హాజరయ్యారు. మొత్తం 18 మంది సీఎంలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది ప్రజలు అటెండ్ అయ్యారు. ప్రముఖ నేతలంతా అటెంట్ కావడంతో పంచకుల పరేడ్ గ్రౌండ్ వద్ద పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. ప్రమాణ స్వీకారానికి ముందు సైనీ, బీజేపీ ఎమ్మెల్యేలు పంచకులలోని వాల్మీకి ఆలయం, గురుద్వారా, మానస దేవి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఎన్డీయే వ్యతిరేక శక్తులను ఓడిద్దాం!

న్యూఢిల్లీ, అక్టోబరు 17 : దేశ అభివృద్ధి, పేదలు, అణగారిన వర్గాలకు సాధికారత కల్పించే దిశగా కలిసికట్టుగా కృషి చేయాలని, కూటమి వ్యతిరేక శక్తులను ఓడించాలని బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే తీర్మానించింది. రాజ్యాంగాన్ని ఆమోదించి వచ్చే ఏడాది 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 'సంవిధాన్ కీ అమృత మహోత్సవ్'ను జరుపుకోవాలని నిర్ణయించింది. దేశంలో ఎమర్జెన్సీ విధించి 50 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా నాడు ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిని ప్రజలకు వివరించాలని, వాజపేయి శతజయంతితోపాటు సర్దార్ పటేల్, బిర్సా ముండా 150వ జయంతిని కూడా జరుపుకోవాలని నిర్ణయించింది. గురువారం చండీగఢ్‌లో హరియాణా నూతన ముఖ్యమంత్రిగా నాయబ్ సింగ్ సైనీ ప్రమాణ స్వీకారం తర్వాత జరిగిన ఎన్టీయే పాలిత రాష్ట్రాల సీఎంల సమావేశంలో ఈ మేరకు తీర్మానించారు. సుపరిపాలనతో పాటు ప్రజల జీవితాలను మెరుగుపరచడంపై తాము విస్తృతంగా చర్చించినట్లు ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా ప్రకటించారు. వాజపేయి హయాంలో కశ్మీర్‌లో జరిగిన ఎన్డీయే భేటీ తర్వాత మళ్లీ అలాంటి సమావేశం జరగడం ఇదే తొలిసారన్నారు. ఆర్థిక సంస్కరణల వల్ల పేదలకు లబ్ధి జరుగుతుందని, ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయని ఎన్డీయే ఆనాడే గుర్తించిందని, అదే అమలు అవుతోందని మోదీ పేర్కొన్నారు.

**బాబు సూచన మేరకే...**

హరియాణా ఎన్నికల్లో విజయం సాధించినందుకు మోదీని ఈ సమావేశంలో కూటమి నేతలు అభినందించారు. మహారాష్ట్ర, జార్ఖండ్ లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఎన్డీయే విజయానికి తోడ్పడాలని సమావేశం తీర్మానించింది. కాగా, హరియాణా ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం సందర్భంగా ఎన్డీయే సమావేశం ఏర్పాటు చేయాలని ఏపీ సీఎం చంద్రబాబు చేసిన సూచన మేరకే ఈ భేటీ జరిగినట్లు తెలిసింది. ఇందులో చంద్రబాబు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ప్రధాని మోదీ పక్కనే ఆయనకు స్థానం కేటాయించారు.

## ఇక 60 రోజులే ..

(మొదటిపేజీ తరువాయి)

ఎదురవుతున్నట్లు గుర్తించామని రైల్వే అధికారులు తెలిపారు. వివిధ కారణాల వల్ల సగటున 21శాతం టికెట్లు రద్దవుతున్నాయని, మరో 4 నుంచి 5 శాతం ప్రయాణికులు రైలు ఎక్కేందుకు రావడం లేదని పేర్కొన్నారు. ఫలితంగా అక్రమ లావాదేవీలు, మోసపూరిత ఘటనలకు తావిచ్చినట్లు అవుతోందని తెలిపారు. 60 రోజుల రిజర్వేషన్ గడువు వల్ల ఈ తరహా సమస్యలను తగ్గించేందుకు వీలుంటుందని పేర్కొన్నారు. రిజర్వేషన్‌కు ఎక్కువ సమయం ఉండటం.. ప్రయాణించే ఉద్దేశం లేకున్నా వ్యక్తులు టికెట్ రిజర్వ్ చేసుకునేలా పురికొల్పుతోందని అన్నారు. తక్కువ వ్యవధి ఉండటం వల్ల టికెట్ల రద్దులు స్వల్పంగానే ఉంటాయని, దీంతో ప్రత్యేక రైళ్లను మరింత మెరుగ్గా ప్లాన్ చేసేందుకు వీలవుతుందని రైల్వే అధికారులు వెల్లడించారు.

## కాటేసిన కల్తీ మద్యం!

పట్నా, అక్టోబరు 17: సంపూర్ణ మద్య నిషేధం అమల్లో ఉన్న బిహార్‌లో కల్తీ మద్యం రక్కసి మరోసారి కోరలు చాచింది.. గురువారం ఒక్కరోజే 20 మంది మరణించగా.. నాలుగు రోజుల్లో మొత్తం 36 మంది మృతి చెందారు. మరో 40 మంది పరిస్థితి విషమంగా ఉంది. వీరిలో కొందరు కంటి చూపు కూడా కోల్పోయారు. సివాన్, సారణ్ జిల్లాల్లోని పలు గ్రామాల్లో కల్తీ మద్యం తాగిన కొందరు తీవ్ర అనారోగ్యం బారిన పడ్డారు. వారిని కుటుంబ సభ్యులు సమీప ఆస్పత్రులకు తరలించగా.. పరిస్థితి విషమించి నాలుగు రోజుల్లో ఒక్కొక్కరుగా మొత్తం 36 మంది ప్రాణాలు విడిచారు. ఈ ఘటనపై డీజీపీ అలోక్ రాజ్ మాట్లాడుతూ.. కల్తీ మద్యం కారణంగా మొత్తం 25 మంది మరణించినట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ వ్యవహారంతో సంబంధమున్న 12 మందిపై కేసులు నమోదు చేసి అరెస్టు చేసినట్లు వెల్లడించారు. మరోవైపు, కల్తీ మద్యం మరణాలపై సీఎం నీతీశ్ కుమార్ ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. మృతుల కుటుంబాలకు రూ.4 లక్షల చొప్పున పరిహారం అందజేయడంతో పాటు ఘటనపై సమగ్ర విచారణ జరపాలని ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి ఆదేశించినట్లు సీఎంవో పేర్కొంది. కాగా, కల్తీ మ ద్యాన్ని అరికట్టడంలో బిహార్ సర్కారు విఫలమైందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మండిపడ్డారు. బిహార్ ప్రభుత్వాన్ని అవకాశవాద డబుల్ ఇంజన్ సర్కారుగా అభివర్ణించిన ఆయన.. మరణాలకు వారే బాధ్యులని ఆరోపించారు. 'కల్తీ మద్యం వల్ల 36 మంది మృతి చెందడం చాలా బాధాకరం. మృతుల కుటుంబాలకు మా ప్రగాఢ సానుభూతి.. దోషులను శిక్షించాలి' అని 'ఎక్స్'లో డిమాండ్ చేశారు.

## అక్టోబర్ 23న కరెంటు చార్జీలపై బహిరంగ విచారణ

(మొదటిపేజీ తరువాయి)

రూ.6,115 కోట్లు, 202829లో రూ.6,806 కోట్లు అవసరం అవుతాయని ప్రతిపాదించింది. ఇందులో ఓపెన్ యాక్సెస్ చార్జీలు నుంచి వచ్చే ఆదాయం, టారిఫ్ యేతర ఆదాయం పోను నికర సమగ్ర ఆదాయ అవసరాలను ప్రతిపాదించాయి. వీలింగ్ టారిఫ్, పంపిణీ నష్టాలు మూలధనం పెట్టుబడులతో కలిపి విద్యుత్ నియంత్రణ మండలికి ప్రతిపాదనలు చేశాయి. దీనికి తగినట్లుగా చార్జీలు పెంచుకునేందుకు అనుమతించాలని ఎల్టీ, హెచ్టీ వినియోగదారుల వారీగా కరెంటు చార్జీల ప్రతిపాదనలు పంపించాయి. దీనిపై పబ్లిక్ నోటిఫికేషన్ ఇచ్చి ప్రజాభిప్రాయాలను సేకరణ చేపట్టింది. అక్టోబర్ 11 నాటికి సేకరించిన అభిప్రాయాలపై ఈ నెల 23న బహిరంగ విచారణ చేపట్టనుంది. ఈ విచారణ పూర్తయితే ఈ నెల 29న లేదా ఈ నెలాఖరున చార్జీలకు ఈఆర్సీ తన నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం ఉంది.

## హసీనాపై అరెస్ట్ వారెంట్

ఢాకా, అక్టోబర్ 17: బంగ్లాదేశ్ అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ (ఐసీటీ) ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనాపై గురువారం అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడినందుకు ఆమెతో పాటు మరో 45 మందిపై ట్రిబ్యునల్ అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. వారెంట్లు జారీ అయిన వారిలో హసీనా పార్టీ అవామీ లీగ్ అగ్ర నేతలు ఉన్నట్టు ఢాకా ట్రిబ్యూన్ వార్తాపత్రిక పేర్కొంది. వీరందరినీ నవంబర్ 18లోగా తమ ముందు హాజరు పరచాలని ట్రిబ్యునల్ ఆదేశించింది. హసీనా, అవామీ లీగ్ నాయకులు, కూటమిలోని 14 రాజకీయ పార్టీల నేతలు, పాత్రికేయులు, మాజీ ఉన్నతాధికారులపై ఐసీటీలో 60కి పైగా ఫిర్యాదులు నమోదయ్యాయి. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు ఉధృతం కావడంతో ఆగస్టు 5న హసీనా ప్రధాని పదవికి రాజీనామా చేసి భారత్‌కు పారిపోయి వచ్చిన సంగతి తెలిసిందే.

## భావోద్వేగ భవన్.. భరోసా సదన్..

(మొదటిపేజీ తరువాయి)

పంచుకొని, వారి సమస్యల పరిష్కారానికి దారిచూపే నిలయంగా మారుతున్నది. తెలంగాణ సమాజానికి బీఆర్ఎస్తో ఉన్న భావోద్వేగ బంధానికి గురువారం నాటి పరిణామాలే నిదర్శనం. పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలోని అధికార కాంగ్రెస్ పార్టీకి, కేంద్రంలోని అధికార బీజేపీకి ఎనిమిదేసి సీట్ల ఇచ్చిన ప్రజలే ఇప్పుడు ఆ పార్టీలను ఈసడించుకుంటున్నారని చెప్పడానికి తెలంగాణభవన్లో కనిపిస్తున్న దృశ్యాలే సాక్ష్యంగా నిలుస్తున్నాయి. రాష్ట్ర నలుమూలల నుంచి వివిధ వర్గాల బాధితులు తమ గోడు వెళ్లబోసుకోవడానికి తెలంగాణభవన్కు తరలివస్తున్నారు. రైతులు, ఉద్యోగార్థులు, హైడ్రా బాధితులు, మహిళలు ఇలా అన్ని వర్గాల ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ భవన్ తలుపులు తడుతున్నారు.

**సభాస్థానాలు ఉన్న ఉత్తరప్రదేశ్ ఆవేదనాభరితం**

తెలంగాణభవన్ గురువారం బీఆర్ఎస్వీ ప్రతినిధులతో కోలాహలంగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ విద్యార్థి విభాగం ఆహ్వానిత సభ్యులతో ఏ స్థాయిలో కిక్కిరిసిపోయిందో, అదేస్థాయిలో ఆయా బాధిత వర్గాలతో ఆవేదనాభరితమైంది. జీవో29తో తమ భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని గ్రూప్1 మెయిన్స్ అభ్యర్థులు ఆవేదన చెందారు.

22 రకాల సమస్యలతో హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగానే నిర్వహిస్తున్న గ్రూప్1 మెయిన్స్ పరీక్షను రీషెడ్యూల్ చేయాలంటూ బుధవారం రాత్రి అశోక్‌నగర్‌లో ఆందోళన నిర్వహించిన వారిని పోలీసులు అరెస్టు చేశారని, వారి విడుదలకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవటంతోపాటు తమకు న్యాయ సాయం అందించాలని కేటీఆర్‌ను కోరేందుకు వందలాదిగా తెలంగాణభవన్‌కు తరలివచ్చారు.

తమకు రూ.19 వేల గౌరవ వేతనం ఇస్తామంటూ ఎన్నికల్లో హామీ ఇచ్చిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చి 10 నెలలైనా మాట నిలుపుకోలేదని ఆశావర్కర్లు.. తమకు ప్రత్యామ్నాయ ఉపాధి చూపిస్తామని చెప్పిన కాంగ్రెస్ పెద్దలు మొహం చాటేశారంటూ ఆటోడ్రైవర్లు.. చెప్పాపెట్టకుండా సర్కార్ హైడ్రా పేరుతో తమ కష్టార్జితాన్ని నేలకూలుస్తున్నదని ఇండ్లు కోల్పోయిన బాధితులు.. ఇలా ఒక్కరోజే నాలుగు వర్గాల బాధితులవెతలతో తెలంగాణభవన్ గంభీరంగా మారింది.

వచ్చిన ప్రతి వర్గానికీ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భరోసా ఇచ్చారు. ఏనాటికైనా స్వీయ రాజకీయ అస్తిత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష అని తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ చెప్పిన మాటలను కేటీఆర్ గుర్తుచేస్తూ ఎన్నికల్లో ఓట్లు సీట్లు ముఖ్యం కాదని, తెలంగాణ ప్రజల కష్టసుఖాల్లో భాగం పంచుకోవడం బీఆర్ఎస్ డీఎన్ఏలోనే ఉన్నదని స్పష్టం చేశారు. అన్నివర్గాలకు అండగా ఉంటామని అభయమిచ్చారు.

ఆటో డ్రైవర్లకు అండగా బీఆర్ఎస్

ఆటో డ్రైవర్లకు ఎల్లవేళలా అండగా ఉంటామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భరోసా ఇచ్చారు. రాష్ట్ర ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నవంబర్ 5న తలపెట్టిన 'ఆటో డ్రైవర్ల మహాధర్నా' పోస్టర్‌ను కేటీఆర్ గురువారం నందినగర్‌లోని తన నివాసంలో ఆవిష్కరించారు.

## అక్టోబర్ 23న రాష్ట్ర కేబినెట్ భేటీ

హైదరాబాద్ :ఈ నెల 23న రాష్ట్ర మంత్రివర్గం సమావేశం కానుంది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సెక్రటేరియెట్లో సాయంత్రం 4 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ భేటీ జరగనుంది. ఈ సమావేశంలో మూసీ నిర్వాసితులను ఆదుకునేందుకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించి నిర్ణయం తీసుకుంటారు. కొత్త రెవెన్యూ చట్టానికి సంబంధించిన ముసాయిదాకు ఆమోదముద్ర వేయనున్నారు. ధరణి స్థానంలో భూమాత పోర్టల్ తీసుకురావడానికి ఆమోదం తెలుపుతారు. హైడ్రాకు మరిన్ని అధికారాలు కల్పిస్తూ ఆర్డినెన్స్‌లో పలు సవరణలు ప్రతిపాదిస్తారని సమాచారం. గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమించే ప్రతిపాదనలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వనున్నట్లు తెలిసింది. ఈ ఉద్యోగాల్లో వీఆర్వో, వీఆర్ఏలతో సగం, మిగతా సగం ఉద్యోగాలు కొత్త వారితో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ పద్ధతిలో భర్తీ చేసేందుకు ఆమోదముద్ర వేయనున్నారు. నవంబర్ మొదటి వారంలోనే అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు నిర్వహించే ఆలోచనలో ప్రభుత్వం ఉండటంతో.. అసెంబ్లీ సమావేశాల తేదీలపైనా చర్చించి నిర్ణయం తీసుకుంటారని తెలుస్తున్నది. రైతు భరోసా విధి, విధానాలపై ఈ భేటీలో చర్చించనున్నట్లు తెలిసింది. రాష్ట్రంలో అధికారంలోకి వస్తే రైతుభరోసా పేరుతో రైతన్నలకు పెట్టుబడి సాయం కింద సంవత్సరానికి ఒక ఎకరాకు రూ.15 వేలు అందిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ మేరకు రైతుభరోసా గైడ్‌లైన్స్ రూపొందించేందుకు ప్రభుత్వం కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. వివిధ వర్గాలతో చర్చలు జరిపిన కేబినెట్ సబ్ కమిటీ రైతు భరోసా గైడ్‌లైన్స్‌ను ఫైనల్ చేసినట్టు సమాచారం. దీనిపై కూడా కేబినెట్ భేటీలో చర్చించే అవకాశం ఉన్నట్టు తెలిసింది. ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలట్ ప్రాజెక్ట్ నివేదికపై చర్చించి.. రాష్ట్రవ్యాప్తంగా అమలుపై మంత్రివర్గం చర్చించి నిర్ణయం తీసుకోనుంది.

## ఎన్డీయే వ్యతిరేక శక్తులను ఓడిద్దాం!

- **పేదలకు సాధికారతే కర్తవ్యం.. ఎన్డీయే భేటీలో మోదీ**
- **వచ్చే ఏడాది 'రాజ్యాంగ అమృత మహోత్సవం'**
- **హరియాణాలో ప్రత్యేకంగా సమావేశమైన ఎన్డీయే కూటమి**
- **చంద్రబాబుకు కీలక ప్రాధాన్యం..**
- **ఆయన సూచన మేరకే భేటీ**

న్యూఢిల్లీ, అక్టోబరు 17: దేశ అభివృద్ధి, పేదలు, అణగారిన వర్గాలకు సాధికారత కల్పించే దిశగా కలిసికట్టుగా కృషి చేయాలని, కూటమి వ్యతిరేక శక్తులను ఓడించాలని బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే తీర్మానించింది. రాజ్యాంగాన్ని ఆమోదించి వచ్చే ఏడాది 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 'సంవిధాన్ కీ అమృత మహోత్సవ్'ను జరుపుకోవాలని నిర్ణయించింది. దేశంలో ఎమర్జెన్సీ విధించి 50 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా నాడు ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిని ప్రజలకు వివరించాలని, వాజపేయి శతజయంతితోపాటు సర్దార్ పటేల్, బిర్సా ముండా 150వ జయంతిని కూడా జరుపుకోవాలని నిర్ణయించింది. గురువారం చండీగఢ్‌లో హరియాణా నూతన ముఖ్యమంత్రిగా నాయబ్ సింగ్ సైనీ ప్రమాణ స్వీకారం తర్వాత జరిగిన ఎన్టీయే పాలిత రాష్ట్రాల సీఎంల సమావేశంలో ఈ మేరకు తీర్మానించారు. సుపరిపాలనతో పాటు ప్రజల జీవితాలను మెరుగుపరచడంపై తాము విస్తృతంగా చర్చించినట్లు ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా ప్రకటించారు. వాజపేయి హయాంలో కశ్మీర్‌లో జరిగిన ఎన్డీయే భేటీ తర్వాత మళ్లీ అలాంటి సమావేశం జరగడం ఇదే తొలిసారన్నారు. ఆర్థిక సంస్కరణల వల్ల పేదలకు లబ్ధి జరుగుతుందని, ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయని ఎన్డీయే ఆనాడే గుర్తించిందని, అదే అమలు అవుతోందని మోదీ పేర్కొన్నారు.

**బాబు సూచన మేరకే...**

హరియాణా ఎన్నికల్లో విజయం సాధించినందుకు మోదీని ఈ సమావేశంలో కూటమి నేతలు అభినందించారు. మహారాష్ట్ర, జార్ఖండ్ లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఎన్డీయే విజయానికి తోడ్పడాలని సమావేశం తీర్మానించింది. కాగా, హరియాణా ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం సందర్భంగా ఎన్డీయే సమావేశం ఏర్పాటు చేయాలని ఏపీ సీఎం చంద్రబాబు చేసిన సూచన మేరకే ఈ భేటీ జరిగినట్లు తెలిసింది. ఇందులో చంద్రబాబు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ప్రధాని మోదీ పక్కనే ఆయనకు స్థానం కేటాయించారు. ఈ భేటీలో బీజేపీ పాలిత రాష్ట్రాలకు చెందిన 13 మంది ముఖ్యమంత్రులు, 16 మంది ఉప ముఖ్యమంత్రులతోపాటు మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, బిహార్, సిక్కిం, నాగాలాండ్, మేఘాలయ రాష్ట్రాలకు చెందిన ఎన్డీయే సీఎంలు, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పాల్గొన్నారు.

# హైడ్రా ఫోకస్.. ఇక ఫుట్‌పాత్ ఆక్రమణలపై..

హైదరాబాద్ సిటీ: వాహనాల రాకపోకలు సాఫీగా సాగేలా, పాదచారుల భద్రత కోసం ప్రధాన రహదారుల్లో, కాలనీల్లో ఫుట్ పాత్‌లను ఆక్రమించిన శాశ్వత దుకాణాలను తొలగించేందుకు హైడ్రా (Hydra) సిద్ధమవుతోంది. ఇందుకోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టి.. దుకాణదారులకు ముందే సమాచారం ఇస్తామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. ఇందుకోసం ట్రాఫిక్ పోలీసులతో కలిసి పని చేయాలని గురువారం ట్రాఫిక్ అదనపు కమిషనర్ కార్యాలయంలో అదనపు కమిషనర్ పీ విశ్వప్రసాద్ (Additional Commissioner P Vishwaprasad)తో కలిసి ఆయన ట్రాఫిక్ సమస్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు.

**Hyderabad: గ్రూప్-1 మెయిన్స్‌కు పకడ్బందీ ఏర్పాట్లు**

భారీ వర్షాలు, ప్రకృతి వైపరీత్యాలు లేని సమయంలో రద్దీ ఎక్కువగా ఉండే మార్గాల్లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (డీఆర్ఎఫ్) బృందాలు ట్రాఫిక్ పోలీసులతో కలిసి పని చేయనున్నాయి. ఇందుకోసం డీఆర్ఎఫ్ సిబ్బందికి ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని నిర్ణయించారు. ఫుట్‌పాత్‌లపై ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, టెలిఫోన్ డకలు, జీహెచ్ఎంసీ చెత్త డబ్బాలనూ ఆయా విభాగాలు తొలగించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## తపస్ ఆధ్వర్యంలో ఎంఈఓ కు సన్మానం, సభ్యత్వ నమోదు




రాజపేట , (ప్రజాస్ఫూర్తి) : రాజపేట మండల తపస్ శాఖ ఆధ్వర్యంలో ఎం. ఈ. ఓ. చందా రమేష్ ను గురువారం సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి నాయకులు సి. వి. శ్రీనివాస్, లక్కిరెడ్డి శ్రీనివాస్, గిరి ప్రసాద్ మండల బాధ్యులు జానయ్య, పున్నె సత్యానందం, తపస్ బాధ్యులు రాజు, శ్రీహరి ,లక్ష్మణ్ లు పాల్గొన్నారు. మండలానికి వచ్చిన నూతన ఉపాధ్యాయులను టిపిఎస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాలను కలిశారు. ప్రతి ఉపాధ్యాయునికి అభినందనలు తెలియజేస్తూ వృత్తి జీవితంలో ముందుకు సాగాలని కోరుకుంటూ, ఉపాధ్యాయులకు రావలసిన ఐదు డిఏలు ప్రభుత్వం త్వరగా విడుదల చేయాలని కోరుకుంటూ వెంటనే పిఆర్సిని అమలు చేయాలని తపస్ డిమాండ్ చేసారు .

## చర్లపల్లిలో పర్యటించిన కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్




ప్రజాస్ఫూర్తి , కాప్రా: చర్లపల్లి ఐజి కాలనీ కల్వర్టు పక్కన ఉన్న రోడ్డు పలు కాలనీలను కలిపే ప్రధాన రహదారి పనులు గతంలో ప్రారంభించిన కొన్ని అనివార్య కారణాలవల్ల జాప్యం జరిగిందని, ప్రజలు ఇబ్బంది పడకుండా రాకపోకలకు అంతరాయం కలగకుండా అధికారులతో మాట్లాడి రోడ్డు పనులను అంతరాయం లేకుండా వెంటనే పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు తెలియజేయడం జరిగింది, నాణ్యతలో ఎటువంటి కాంప్రమైజ్ కాకుండా వెంటనే పనులు శరవేగంగా జరగాలని కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వివిధ కాలనీల అధ్యక్షులు , మహిళా నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

## 19న ఉమ్మడి ఖమ్మం జిల్లా పాఠశాలల అండర్ 14 బాలబాలికల టేబుల్ టెన్నిస్ ఎంపికలు

ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: ఉమ్మడి ఖమ్మం జిల్లా అండర్ 14 బాలబాలికల టేబుల్ టెన్నిస్ ఎంపికలు అక్టోబర్ 19 వ తేదీన శనివారం ఉదయం 10 గంటలకు ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం క్రీడా ప్రాంగణం నిర్వహించనున్నారని ఉమ్మడి జిల్లాల విద్యాశాఖాధికారులు ఈ సోమశేఖరశర్మ ,యం.వెంకటేశ్వరాచారి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ఎంపికలలో పాల్గొనే క్రీడాకారులు 6వ తరగతి నుండి. పదవ తరగతి వరకు చదువుతూ 1/1/2010 తరువాత జన్మించిన వారు అర్హులు. ఎంపికలో పాల్గొనే క్రీడాకారులు ఆధార్ కార్డు జిరాక్స్,ఫోటోతో కూడిన ఎలిజిబిలిటీ ఫామ్ , స్టడి సర్టిఫికెట్ తో హాజరు కావలెను.. పైన పేర్కొన్న ధ్రువీకరణ పత్రములు తీసుకొనిరాని వారిని ఎట్టి పరిస్థితులలోను ఎంపికలకు అనుమతించబడరని ఉమ్మడి ఖమ్మం జిల్లా పాఠశాలల క్రీడా కార్యదర్శకులు వాసిరెడ్డి నరేష్ కుమార్ ,కె. నర్సింహమూర్తి లు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లాలో ఉన్నటువంటి వ్యాయామ ఉపాధ్యాయులు,వ్యాయామ దర్శకులు అందరు కూడా ఈ నియమ నిబంధనలు పాటిస్తూ క్రీడాకారులు సకాలంలో హాజరు అయ్యేలా చూడాలని కోరారు.మరిన్ని వివరాలకు కోసం స్కూల్ గేమ్ ఫెడరేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లావి. నరేష్ కుమార్, ( 9951274678),నరసింహమూర్తి

## .ఇంచార్జ్ ఎంపీడీవోగా కే మారయ్య



ప్రజాస్ఫూర్తి , నాగారం:నాగారం మండలం ఇన్చార్జ్ ఎంపీడీవోగా కే మారయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఇంచార్జ్ ఎంపీడీవోగా పనిచేసిన దారా శ్రీనివాస్ బదిలీపై మునగాలకు వెళ్లారు. ఈ సందర్భంగా నూతన ఎంపీడీవో కె.మారయ్య మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం కార్యాలయ సిబ్బంది నూతన ఎంపీడీవోను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# పని ముట్ల మాయంపై విజిలెన్స్ దర్యాప్తు

* **ట్రాక్టరు ట్రాలీ మాయంపై ప్రస్తుత పాలక వర్గానికి ఏలాంటి సంబంధం లేదు**
* **పీర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్**

(ప్రజాస్ఫూర్తి, మేడిపల్లి ): శానిటేషన్ విభాగంలో ట్రాక్టరు ట్రాలీ పోయిందనే అంశంలో ప్రస్తుత పాలక వర్గానికి కానీ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కానీ ఏలాంటి సంబంధం లేదని పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ అమర్ సింగ్ అన్నారు.గురువారం నాడు కార్పొరేషన్ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ శానిటేషన్ విభాగంలో ఉన్న ట్రాక్టరు ట్రాలీ మాయం అయ్యిందని బీఆర్ఎస్ పార్టీ నేతలు ఫిర్యాదు చేయడంతో పాటు నూతనంగా ఏర్పాటైన పాలక వర్గంపై బురద జల్లే ప్రయత్నాలు చేస్తున్నారని ఇది సరైనది కాదాని గతేడాది జూన్ లోనే పాత పాలక వర్గం ఉన్న సమయంలోనే ట్రాక్టరు ట్రాలీ మరమ్మత్తుల కోసం సర్వీసు సెంటర్ కు తీసుకువెళ్ళారనే విషయాన్ని మరిచి దొంగే దొంగ దొంగ అన్న చందంగా బీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారని అన్నారు.ట్రాలీ మాయమైన అంశం తమ దృష్టి రాగానే కమీషనర్ ను దర్యాప్తు చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశామని దానికి బాధ్యులైన ఎ ఒక్కరినీ వదిలే ప్రసక్తే లేదని అన్నారు. ఇతరుల మీద విమర్శలు చేసే ముందు తామేంటో తెలుసుకుంటే బాగుంటుందని తప్పు చేసిన వారే ఇతరుపై నిరాదరమైన ఆరోపణలు చేసి నవ్వుల పాలు కావోద్దని హితవు పలికారు.

**విజిలెన్స్ తో దర్యాప్తు చేయిస్తాం...**

గత పాలక వర్గం ఏర్పాటైన నాటి నుండి నేటి వరకు జరిగిన అన్ని అంశాలపై విజిలెన్స్ కమీషన్ తో విచారణ జరిపిస్తే అసలు నిజాలు బయటకు వస్తాయని అందుకే విజిలెన్స్ కమీషన్ కు త్వరలోనే లేఖ రాస్తామన్నారు.గతంలో వచ్చిన అవినీతి ఆరోపణలు,కార్పొరేషన్ లావాదేవీలు లాంటి ప్రతి అంశంపై దర్యాప్తు జరిపించేలా అధికారులను కోరుతామన్నారు.శానిటేషన్ విభాగంలో గత ఏడాదిన్నార నుండి స్థిరమైన ఇన్స్పెక్టర్ లేకపోవడం మూలానే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయా అనే కోణంలో కూడా దర్యాప్తు జరపాలని కార్పొరేషన్ కమీషనర్ ను కోరినట్లు తెలిపారు.

* **మరమ్మత్తుల కోసం ఇచ్చిన మాట వాస్తవం..త్రిలేశ్వర్ రావు, కమీషనర్.**

శానిటేషన్ విభాగంలో ఉన్న ట్రాక్టరు ట్రాలీని గత ఏడాది జూన్ మాసంలో మరమ్మత్తుల కోసం ఇచ్చారని దర్యాప్తులో తేలిందని కమీషనర్ త్రిలేశ్వర్ రావు అన్నారు. ట్రాక్టరు ట్రాలీ మాయంపై వివరణ అడగ్గా ట్రాలీ ఎక్కడికి పోలేదని శానిటేషన్



విభాగంలో స్థిరమైన అధికారులు లేక పర్యవేక్షణ లోపం ఏర్పడిందని అన్నారు. అన్ని రిజిస్టర్ లో ఉన్నాయని తెలిపారు.

# జాతీయ ఆరోగ్య కార్యక్రమాలలో జిల్లాను ముందంజలో ఉంచాలి

* **జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి మురళీధర్**

ప్రజాస్ఫూర్తి, మహబూబాబాద్ జిల్లా: గురువారం ఐ.డి.ఓ.సి లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జాతీయ కార్యక్రమాలపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి మురళీధర్ అధ్యక్షతన హెల్త్ సూపర్వైజర్స్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ జిల్లాలో ముఖ్యంగా కీటక జనిత వ్యాధులైన చికెన్ గునియా, మలేరియా,డెంగు ఫైలేరియా వ్యాధులు రాకుండా ఫ్రైడే డ్రై డే పాటించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అదేవిధంగా అసంక్రమిత వ్యాధులైన డయాబెటిక్, హైపర్ టెన్షన్, క్యాన్సర్ వ్యాధులను 30 సంవత్సరాల పైబడిన వారందరినీ పరీక్ష చేయించి, ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ కి లింకు చేయవలసిందిగా, ఆరోగ్య కార్యకర్తలకు ఆశా కార్యకర్తలకు అవగాహన కల్పించవలసిందిగా కోరడం జరిగింది. విస్తృత వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాల అమలులో, పుట్టిన దగ్గర నుంచి ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ టీకాలు వేయించాలని, వందశాతం అయ్యేలాగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. నేషనల్ ట్యూబర్ క్లోసిస్( క్షయ వ్యాధి ) కంట్రోల్ ప్రోగ్రాంలో భాగంగా రెండు



వారాల మించి దగ్గు ఉన్నచో, తెమడ పరీక్ష చేయించుకోవాలని అశ్రద్ధ చేయకూడదని క్షయ వ్యాధి రాకుండా బీసీజి టీకా వేయించుకో కునేలాగా ప్రోత్సహించాలని వ్యాధిగ్రస్తులు మందులతో పాటు పోషకాహారం తీసుకోవాలని తద్వారా క్షయ వ్యాధి నుండి త్వరగా కోలుకోవచ్చని పేర్కొనడం జరిగింది.మాతా శిశు సంరక్షణ లో భాగంగా 12 వారాల లోపు గర్భిణీల స్త్రీల నమోదు చేయించుకోవాలని, మొదటి రెండు చెకప్ లు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి తో మూడు, నాలుగు చెకప్ లు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో పరీక్షలు చేయించాలని దీనికి గాను గర్భిణీ స్త్రీలను 102 వాహనంలో తీసుకొని వెళ్లవలసిందిగా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సాధారణ ప్రసవాలు అయ్యేలాగా కృషి చేయాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని హెల్త్ సూపర్వైజర్స్ ని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ప్రమీల, ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ సారంగం, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ శ్రావణ్ కుమార్, రవీందర్ రావు డీపీఎంఓ, కె.వి.రాజు, పురుషోత్తం, గీత,శారద, హెచ్.ఇ.లు, డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ, రామకృష్ణ సబ్ యూనిట్ ఆఫీసర్, వడ్డే పోయిన శ్రీనివాస్ ఎస్ యూ ఒ, నీలిమ, రుక్మొద్దీన్ డీపీఎం, డి డి ఎం సోమిత్, రవి, జిల్లాలోని సూపర్వైజర్లు పాల్గొనడం జరిగింది.

## జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు




ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జీవిత చరిత్రను మనమందరం ఆదర్శంగా తీసుకోవాలని ఏఆర్ డిఎస్పీ సత్యానారాయణ అన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు గురువారం జిల్లా పోలీస్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు వాల్మీకి మహర్షి జయంతి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఆయన చిత్రపటానికి ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ఒక సామాన్య వ్యక్తిగా పుట్టి సప్తఋషుల బోధనల ద్వారా మహర్షి వాల్మీకిగా మారి అద్భుతమైన రామాయణ గ్రంథాన్ని మనకు అందించిన మహనీయుడు వాల్మీకి ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని ఆదర్శవంతులుగా జీవించి మంచి పేరు తెచ్చుకోవాలని పేర్కొన్నారు. కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు మహా పురుషులవుతారు అనేదానికి వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర నిలువెత్తు నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,జిల్లా పోలీస్ కార్యాలయ ఏవో జయరాజు,అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు,హోమ్ గార్డ్స్ ఆర్ఐ నరసింహారావు,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: రామాయణం రచించి ప్రపంచానికి తెలియజేసిన ఆదికవి వాల్మీకి మహర్షి అంటూ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ గుర్తు చేశారు గురువారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ వారి ఆధ్వర్యంలో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొని వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ప్రపంచం ఉన్నంతవరకు రామాయణం, వాల్మీకి చరిత్ర ఉంటుందని, ఇతిహాసాల్లో మొదటిది రామాయణం,పెద్దది మహాభారతం అని అన్నారు. అలాంటి రామాయణాన్ని రచించినది ఒక బోయ కులానికి చెందిన చోరుడు అయినా వాల్మీకి, ఈయన ఇచ్చిన స్ఫూర్తితో అనేక మంది రచయితలుగా కవులుగా మారారు అని అన్నారు. ఇతిహాసాల్లోని సారాంశాలను



ఈ తరం పిల్లలకు అర్థమయ్యే విధంగా తెలియచెప్పే బాధ్యత మనందరి మీద ఉందని అన్నారు. ఇలాంటి గొప్ప వారి చరిత్ర గురించి తెలుసుకోవడం నేటి తరాలకు చాలా అవసరం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి ఇందిరా, కలెక్టరేట్ పరిపాలన అధికారి రమాదేవి, బీసీ సంఘ నాయకులు మురికి వెంకన్న, భోగా నందకిషోర్, ఉలవల రాములు, గట్టేశం, కోడుమూరు సత్యనారాయణ, గుర్రం శ్రీనివాసరావు, చల్లా శివ, చెప్పా శ్రీనివాస్, చెప్పా వెంకటేశ్వరరావు, గొలుసు శ్రీనివాస్ రావు , కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు ఏరియా సింగరేణి ఓపెన్ కాస్ట్ ఓబీ మట్టి అక్రమార్కుల పాలు

ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: ఇల్లందు ఏరియాలో ఓపెన్ కాస్ట్ ఓబి మట్టి అక్రమార్కులు, కాంట్రాక్టర్లు, బడా బాబులు అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారని ఇల్లందు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు దుర్గాప్రసాద్ పాసి ఆరోపించారు. కొంతమంది సింగరేణి అధికారుల నిర్వాహకమే ఇందుకు మూలం నామమాత్ర ప్రైవేట్ సెక్యూరిటీని నియమించి దోపిడీకి తెరలేపింది. జీకే 5,ఓ సి ఆర్ అండ్ ఆర్ భూమినిర్వాసితులకు కేటాయించవలసిన ఓబి మట్టిని ఇతర ప్రాంతాలకు తరలించడం రవాణా అక్రమ మార్గమే ఆయన అన్నారు. పర్యావరణ సమతుల్యాన్ని దెబ్బతీస్తున్న రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తున్నారు. ఓబీ మట్టిని అమ్ముకుంటున్న అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేస్తున్నారు.. లేనిపక్షంలో సింగరేణి ఉన్నత అధికారులకు ఆధారాలతో ఫిర్యాదు చేస్తామన్నారు..

# ఇంజనీరింగ్ కళాశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్సీ రవీందర్ రావు

ప్రజాస్ఫూర్తి, మహబూబాబాద్ జిల్లా : మహబూబాబాద్ జిల్లాలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జేఎన్టీయూ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలను ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు గురువారం ఆకస్మిక తనిఖీ చేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ విద్యార్థులతో కాసేపు ముచ్చటించి వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలుసుకోవడం జరిగింది. తరగతి గదులు, వంటగది మరియు హాస్టల్ గదులను నిశితంగా పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు.విద్యార్థులు కళాశాలలో ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. తదనంతరం కళాశాల ప్రిన్సిపాల్ తో మాట్లాడి కళాశాలలో ఉండబడిన లోటుపాట్ల గురించి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహబూబాబాద్ జిల్లాలో పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్యను అందించాలని సదుద్దేశంతో ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఇట్టి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు అద్వితీయమైన విద్యను అందించే విధంగా నా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని,విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి మరియు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ మరియు రిజిస్ట్రార్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ మారినేని వెంకన్న, టిఆర్ఎస్ నాయకులు జర్రిపోతుల వెంకన్న,ఎడ్ల వేణుమాధవ్, మారినేని రఘు, కన్న, మారినేని కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ దళిత సంఘాల జేఏసీ అధ్యక్షుడి గా ఉపేందర్



ప్రజాస్ఫూర్తి , నాగారం:తెలంగాణ దళిత సంఘాల జేఏసీ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులుగా చిప్పలపల్లి ఉపేందర్ ఎన్నికైనట్లు తెలంగాణ దళిత సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ ఈదుల పరుశరామ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు నియామక పత్రం అందజేశారు. అనంతరం నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పజెప్పిన రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు. దళిత సంఘాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఆయన వెంట చిప్పలపల్లి నరసయ్య, చిప్పలపల్లి శివ తదితరులు ఉన్నారు

## కొత్త "గుంతల"గూడెం

* **గుంతల రోడ్ లో ప్రయాణం నిత్యం నరకం**



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: కొత్త "గుంతల" గూడెం.. గుంతల రోడ్లో ప్రయాణం నిత్యం నరకం అనే శీర్షికతో సెప్టెంబర్ 9వ తేదీన ప్రజాస్ఫూర్తి దినపత్రికి లో ప్రచురితమైన కథనానికి ఎట్టకేలకు అధికారులు స్పందించారు. కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ సిఎస్ఐ చర్చ వద్ద రోడ్లో భారీ గుంతలు ఏర్పడి వాహనాధాలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ప్రజాస్ఫూర్తి దినపత్రిక వెలుగులోకి తెచ్చిన విషయం తెలిసిందే దీంతో అధికారులు స్పందించి గురువారం రోడ్డు గుంతలను మరమ్మతులు చేపట్టారు.

## ఆకాశంలో అద్భుత దృశ్యాలు

* **కనువిందు చేసిన ఇంద్రధనస్సు.**
* **చేపను మింగుతున్నట్లుగా మొసలి**





ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: వాతావరణ పరిస్థితులతో గత కొన్ని రోజులుగా నీలాకాశంలో మేఘాలు కనువిందు చేస్తూ అద్భుత దృశ్యాలను ఆవిష్కృతం చేస్తున్నాయి. నీలకాశంలో తెల్లని మేఘాలు ఒకవైపు, కారు మబ్బులు ఇంకోవైపు అటు నుండి ఇటు... ఇటు నుండి అటు పయనిస్తూ వివిధ ఆకృతులను ఏర్పరుస్తున్నాయి. గురువారం సాయంత్రం వర్షపు జల్లులు కురవడంతో ఆకాశం లో ఇంద్రధనస్సు కనువిందు చేసింది. సాయం సంధ్య వేళ ఆకాశంలో నల్లటి మబ్బులు కమ్ముకొని ఉరుములు మెరుపులు మెరుస్తూ మొసలి చేపను మింగుతున్న ఆకారంలో ఉన్న దృశ్యాన్ని ప్రజాస్ఫూర్తి కెమేరా క్లిక్ మనిపించింది.

## లక్ష్మీ గణపతి ఆలయంలో అన్నదానం

ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: రామవరం శ్రీ లక్ష్మి గణపతి ఆలయంలో దేవి శరన్నవరాత్రుల సందర్భంగా గురువారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ఘనంగా రేగళ్ళ సతీష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



ప్రజాస్ఫూర్తి , కాప్రా : తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర నాయకులు నంది అవార్డు గ్రహీత రేగళ్ళ సతీష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు శ్రీరాంనగర్ కాలనీలో వారి నివాసం వద్ద ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కాప్రా డివిజన్ పారిశుద్ధ కార్మికులకు బట్టలు పంపిణీ చేయడం, కాప్రా జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు డిక్షనరీలు పంపిణీ చేయడం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, పార్లమెంటు ఇన్చార్జి రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ ఇన్చార్జి మంముల పరమేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్లు స్వర్ణరాజ్ శివమణి, బొంతు శ్రీదేవి యాదవ్, జర్రిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి, గీత ప్రవీణ్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్లు పజ్జూరి పావని రెడ్డి, జి శ్రీనివాస్ రెడ్డి ,గొల్లూరి అంజయ్య, వివిధ పార్టీల సీనియర్ నాయకులు మర్రి మోహన్ రెడ్డి, సాయి జన్ శేఖర్, మహేష్ గౌడ్, ప్రసాద్, కాసం మైపాల్ రెడ్డి, షేర్ మణమ్మ, బద్రుద్దీన్, రమేష్ యాదవ్, పత్తి కుమార్, బోదాసు లక్ష్మీనారాయణ, నవీన్ గౌడ్, ఆంజనేయులు, విటల్ నాయక్, నాగిళ్ల బాల్రెడ్డి, నాగ శేషు, రహీం, మంజుల సీతారాం రెడ్డి, కొప్పుల కుమారు, ఇందిరా గౌడ్, భానుమతి, సతీష్ బాబు, గగన్ కుమార్, మహేష్, సుహాన్ సింగ్, సుదుగు మహేందర్ రెడ్డి, ఇంద్రయ్య, తోటకూర శ్రీకాంత్, ప్రవీణ్, కుమార్ యాదవ్, బాల్ నరసింహ, మచ్చ పాండు, దూడల సామమూర్తి గౌడ్, మల్లారెడ్డి, బాబురావు, పూర్ణ యాదవ్, యాకన్న, గడ్డం శీను, గిల్బర్, బైరి భాస్కర్ గౌడ్, పవన్, మరాఠీ రవీందర్, నాగేశ్వర్ రెడ్డి, శివకుమార్, నవీన్, బంటి ,శ్రీకాంత్ గౌడ్, సోమనాథ్, నంబూరి నాగేంద్రరావు, సత్తిరెడ్డి, హరినాథ్ రెడ్డి, శేఖర చారి, ప్రసాద్, సింగం రాజు, రాజు వంశరాజ్, సురేష్,నాయక్, గుడ్డి శ్రీకాంత్, ధర్మేష్, శ్రీనివాసరావు, అశోక్ రావు, చందర్ రావు వివిధ కాలనీ సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు పత్రికా సోదరులు తదితరులు పాల్గొన్నారు

## గీత కార్మికుల కు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- **ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**
- **కాటమయ్య రక్షణ కవచాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**



అలేరు, (ప్రజాస్ఫూర్తి ) : ఆలేరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం గౌడన్నలకు సేఫ్టీ మోకులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ గీత కార్మికుల రక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం కాటమయ్య రక్షణ కవచాల కిట్లు గౌడన్నలకు ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు. గౌడ్ అన్నలు తమ వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కుతున్న క్రమంలో ఆకస్మికంగా జరిగే ప్రమాదాల వలన చాలామంది మరణానికి శాశ్వత అంగవైకల్యానికి గురి అవుతున్న క్రమంలో వాటిని అరికట్టడానికి ప్రస్తుత గవర్నమెంటు గౌడనల భద్రత కోసం ప్రత్యేక దృష్టి సారించి వారి కోసం ప్రత్యేకంగా ఒక కిట్ తయారు చేయించి దానికి గౌడన్నల కులదైవం అయినటువంటి కాటమయ్య పేరు పెట్టి కాటమయ్య రక్షగా ఒక పథకం ద్వారా అందరికీ అఖిట్లను అందజేయనున్నారు. దీనిని దశలవారీగా ట్రైనింగ్ ఇచ్చి వారికి దశలవారీగా అందజేస్తూ అందరికీ అందే విధంగా ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు.గీత కార్మికుల రక్షణకు ప్రతీ నియోజకవర్గంలో 400 మందికి ప్రభుత్వం ఈ కిట్లు పంపిణీ చేస్తోందన్నారు.ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని. ప్రభుత్వ భూముల్లో ఈత,తాటి చెట్లను పెంచేందుకు సర్కార్ ఆలోచిస్తోందన్నారు. ప్రతీ గీత కార్మికుడికి గుర్తింపు కార్డుతో పాటుగా 50 ఏళ్లు దాటిన గీత కార్మికులకు పింఛన్ లు అందజేస్తామని చెప్పారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



ప్రజాస్ఫూర్తి , నాగారం: నాగారం మండలంలోని వర్ధమానుకోట గ్రామంలో గురువారం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకుని వచ్చి మద్దతు ధర పొందాలని అన్నారు అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం సన్న వడ్లకి రూ.500 లను బోనస్ గా రైతులకు కలిపిస్తుందని ధాన్యం కొలువుని విషయంలో ఎలాంటి అపోహలకు దారి తీయకుండా రైతులకు అధికారులు ఐకెపి నిర్వాహకులు సహకరించాలని వారన్నారు అలాగే ఎలాంటి అవకతవకలు ఏర్పడిన ఐకెపి నిర్వాహకుల పైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడి సురేష్, డిప్యూటీ తాసిల్దార్ షహనా బేగం, ఇన్చార్జి ఎంపీడీవో మారయ్య , వ్యవసాయ అధికారి కృష్ణ కాంత్, ఏపీఎం శోభారాణి సి సి రామయ్య అలాగే ఐకెపి నిర్వాహకులు వి బి కే రేణుక భాగ్యమ్మ యాదమ్మ అలాగే కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ మండల పార్టీ అధ్యక్షుడు తోడుసు లింగ యాదవ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఆకుల బుచ్చిబాబు కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు యలమకంటి సోమన్న వ్యవసాయ కమిటీ మాజీ చైర్మన్ పాశం యాదవ రెడ్డి పానుగంటి నరసింహారెడ్డి మాజీ సర్పంచ్ బోయిని లింగమల్లు యాదవ్ అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## డిగ్రీ డి పి.జి
## కళాశాలల బంద్ తాత్కాలికంగా విరమణ

* **టీపిడిపిఎంఎ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు మారం నాగేందర్ రెడ్డి..**

ప్రజాస్ఫూర్తి , నల్లగొండ : డిగ్రీ, పి.జి కళాశాలలో పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్ ను విడుదల చేయాలని చేపట్టిన నిరవధిక బంద్ తాత్కాలికంగా విరమించినట్లు టీ పిడిపిఎంఎ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు మారం నాగేందర్ రెడ్డి తెలిపారు. గురువారం ఉపముఖ్యమంతి బట్టి విక్రమార్కతో పాటు ప్రభుత్వ ప్రిన్సిపాల్ సెక్రెటరి బుర్ర వెంక'దేశం ఇచ్చిన హామీ మేరకు బంద్ ను విరమించినట్లు పేర్కొన్నారు. గత సంవత్సరముల జాతి చేసిన టోకెన్సీ మొత్తమును వారం రోజులలో విడుదల చేస్తామని టీ పిడిపిఎంఎ సంఘం రాష్ట్ర నాయకత్వంతో జరిపిన చర్చలలా ప్రిన్సిపల్ సెక్రెటరి బుర్ర వెంకటేశం హామి ఇచ్చినట్లు తెలిపారు. రాష్ట్ర కమిటి ఆదేశాల మేరకు బంద్ ను తాత్కాలికంగా విరమించి, రేపటి నుండి కళాశాలలను పునః ప్రారంభిస్తామని తెలిపారు.ప్రభుత్వంతో చర్చించడంలో సహకరించిన బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య కి, టీఆర్ఓపిఎంఎ రాష్ట్ర అధ్యక్షులు డా|| బి. సూర్యనారాయణరెడ్డి, కార్యదర్శి వై. రామకృష్ణ ల కు, కళాశాలల యజమానులకు, అధ్యాపక మిత్రులకి, విదార్థి సంఘ నాయకులకు ప్రత్యేక ధనవాదాలు తెలిపారు .


## మోడల్ స్కూల్ నుంచి హైవే వరకు సిసి రోడ్డు నిర్మించాలని ఆర్డీవో కు వినతి : ఎస్ఎఫ్ఐ



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మున్సిపల్ పరిధి లక్కారం పరిధిలోని మోడల్ స్కూల్ నుంచి చౌటుప్పల్ జాతీయ రహదారి వరకు సిసి రోడ్డును నిర్మించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్డీవో శేఖర్ రెడ్డి కి గురువారం వినతి పత్రం అందజేశారు. మోడల్ స్కూల్ కు వెళ్లే దారి మట్టి రోడ్డుతో గుంతల మయంగా ఉందని, మండలంలోని వివిధ గ్రామాల నుంచి మోడల్ స్కూల్ కు విద్యార్థులు ఆటోలలో, బైకులపై వస్తున్నారని పేర్కొన్నారు. ఈ క్రమంలో విద్యార్థులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. కావున వెంటనే సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి విద్యార్థుల సమస్యను పరిష్కరించాలని విన్నవించారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షుడు తీగుళ్ల శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు దాసరి ప్రకాష్, మండల కమిటీ సభ్యులు జోగు విక్రమ్, చింతల మణికంఠ, రాము, మణి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కమిటీలలో మైనార్టీలకు మొండి చెయ్యి

**-మైనారిటీ జిల్లా అధ్యక్షుడు యాకూబ్ పాషా**



ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం : రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా నియమించిన ఇందిరమ్మ కమిటీలల్లో మైనారిటీలకు ప్రభుత్వం మొండి చెయ్యి చూపించిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా గురువారం నాడు ఒక ప్రకటనలో మండిపడ్డారు, రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టడానికి గ్రామ పంచాయితీ, మున్సిపాలిటీలలో 5 లక్షల రూపాయలు అందిస్తున్నందున లబ్దిదారులను ఎంపిక చెయ్యటానికి గాను, ఏర్పాటు చేయనున్న కమిటీలలో సభ్యులుగా మైనారిటీలను నియమించకుండా అన్యాయం చేసారని అని అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ మైనారిటీ సలహాదారులుగా ఉన్న సీనియర్ కాంగ్రెస్ నాయకుడు షబ్బీర్ అలీ సహితం ఈ విషయంలో మౌనం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఇందిరమ్మ కమిటీలలో సభ్యులుగా మైనారిటీలు లేని కారణంగా నిరుపేద మైనార్టీ వర్గాలకు అన్యాయం జరిగే అవకాశం ఉంది అని అభిప్రాయం వ్యక్తం చేశారు. మైనారిటీ ఓటు బ్యాంకుతో రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీలకు సముచిత స్థానం కల్పించడం లేదని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి ఇందిరమ్మ కమిటీలు వెయ్యడానికి విడుదల చేసిన జీఓ నంబర్.33 ను సవరించి మైనారిటీలకు అవకాశం కల్పించాలని అన్నారు.

## కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నూతన కమిటీకి ఎమ్మెల్యే శుభాకాంక్షలు



కుత్బుల్లాపూర్ ,(ప్రజాస్ఫూర్తి ) :కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో కాంట్రాక్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తాను ఎల్లవేళలా ముందుంటానని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ అన్నారు. కుత్బుల్లాపూర్ జంట సర్కిల్ ల కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు గురువారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద్ను ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ , గాజులరామారం సర్కిల్ లో కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన రేపన్ గిరిబాబు, కమిటీ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో నూతన కమిటీ సభ్యులు చైర్మన్ ముత్యాలు, సలహాదారులు గణేష్, వేముల నరేష్, విజయసాగర్ రెడ్డి, అధ్యక్షులు రేపన్ గిరిబాబు, కార్యనిర్వాహక అధ్యక్షులు సాయి బాబా, ఉపాధ్యక్షులు నరేష్ కుమార్, నరసింహ, ప్రధాన కార్యదర్శి ప్రసాద్ నాయక్, జాయింట్ సెక్రటరీ మల్లేష్, కోశాధికారి వెంకటేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ జ్యూడిషరీని రామన్నపేట సబ్ కోర్టులో కలుపుతూ వెలువడిన జీవో రద్దు చేయాలి

- ఊడుగు శ్రీనివాస్ గౌడ్



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ జ్యూడిషరీని రామన్నపేట సబ్ కోర్టులో కలుపుతూ వెలువడిన జీవో నెంబర్ 78ని వెంటనే రద్దు చేయాలని భార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊడుగు శ్రీనివాస్ గౌడ్ అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం వలిగొండ రోడ్డులోని చౌటుప్పల్ కోర్టు ఎదుట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం న్యాయవాదులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఊడుగు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గత 4నెలల నుంచి డిస్టిక్ కోర్టు నుంచి మొదలుకొని హైకోర్టు చీఫ్ జస్టిస్ వరకు అందరికీ వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ చౌటుప్పల్, సంస్థాన్ నారాయణపురం, భూదాన్ పోచంపల్లి మండలాలకి అన్యాయం జరిగిందన్నారు. అదేవిధంగా ఎక్కువ కేసులు ఉన్నటువంటి చౌటుప్పల్ జ్యూడిషరీని కాదని రామన్నపేటలో సబ్ కోర్ట్ ఏర్పాటు చేయడం వల్ల కక్షిదారులకు, ప్రజలకు, న్యాయవాదులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి చౌటుప్పల్ జ్యూడిషరీని రామన్నపేట సబ్ కోర్ట్ నుంచి తొలగించి అందరికీ న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బారసోసియేషన్ సహాయ కార్యదర్శి జల్లా రమేష్, న్యాయవాదులు బాల్యం వెంకటా చలపతి, పి బిక్షమయ్య, గంగాదేవి రవీందర్, రాధాకృష్ణ, కానుగు వెంకటయ్య, అల్లి స్వాతి, పాల పరమేష్, జంగయ్య, ఎండి ఖయ్యూం పాష, రాఘవేంద్ర, మేడి సత్యనారాయణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీని నేరవేర్చితే ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఫోటోకు పాలాభిషేకం చేస్తాం

* బిఆర్ఎస్ అధ్యక్షులు సట్టు తిరుమలేష్



రాజపేట, (ప్రజాస్ఫూర్తి) : రాజపేట మండలాన్ని, ఆలేరు నియోజకవర్గంలోని పలు గ్రామాలకు కాల్వల ద్వారా సాగునీరు అందించే 15వ, ప్యాకేజీ పనులు గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ఎమ్మెల్యే గొంగిడి సునీత దాదాపు పూర్తి చేయగా మిగిలిన కాల్వను మూడు నెలల్లో పూర్తి చేస్తానని అవసరమైతే సొంత డబ్బులు వెచ్చిస్తానని ప్రకటించిన ప్రస్తుత ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హామీని నెరవేర్చినట్లయితే ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేస్తామని బిఆర్ఎస్ రాజపేట మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ అన్నారు. రాజపేట మండల కేంద్రంలో బిఆరెస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ అధ్యక్షతన గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు తిరుమలేష్ మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ రైతులకు న్యాయం చేసే విషయంలో అపర భగీరథుని వలె సాగునీరు రావడం కోసం అనేక ప్రాజెక్టులను నిర్మించి వాటి ద్వారా సాగునీరు అందించారన్నారు. ఆలేరు ప్రాంతానికి రాజపేట మండలంలోని కొంత భాగానికి నీరు రావాలంటే మల్లన్న సాగర్ నుంచి ఓటి ద్వారా 19 కిలోమీటర్ల మేర కాలువ తవ్వితే ఎలాంటి పంపింగ్ అవసరం లేకుండా డైరెక్ట్ గా నీళ్లు వస్తాయని మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు చెప్పడంతో మంత్రి వెంటనే అధికారులకు పిలుపు ఇచ్చారన్నారు. భూములు కోల్పోయే రైతులకు నష్టపరిహారం కూడా 12 కోట్ల నలభై లక్షలు మంజూరు చేసి రైతుల ఖాతాలో కూడా అప్పటి విప్ ఖాతాలలో వేయించారన్నారు. ఇంకా ఆరు కిలోమీటర్ల మేర కాల్వ పనులు పూర్తి అయితే రాజాపేట మండలం సస్యశ్యామలం అవుతుందని మాజీ ప్రభుత్వ విప్ ఈ మధ్య జరిగిన పత్రికా సమావేశంలో చెప్పడం జరిగిందన్నారు . దీనిని గమనించిన కాంగ్రెస్ మండల స్థాయి నాయకులు మాజీ విప్ సాంక్షన్ చేసినటువంటి కాలువను పరిశీలించి ప్రస్తుత ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కి కాల్వపరులు పూర్తి చేస్తే నీళ్లు వస్తాయని ఫోన్ సంభాషణలో చెప్పడం జరిగిందన్నారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే బిర్లా ఐలయ్య మూడు నెలల్లో సొంత నిధులతో కాల్వ తవిస్తానని మాట ఇచ్చాడని, ఈ మాటను రాజాపేట మండల టిఆర్ఎస్ పార్టీ పూర్తిగా స్వాగతిస్తు, సంతోషిస్తున్నామన్నారు. మూడు నెలల్లో కాలువ పనులు పూర్తి చేస్తే పాలాభిషేకం పట్టాభిషేకం చేస్తామని రైతు కళ్ళలో ఆనందం చూడడమే బిఆరెస్ ఉద్దేశమని సట్టు తిరుమలేష్ అన్నారు.

# మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం : ఐద్వా




చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అవ్వారి రామేశ్వరి, బట్టుపల్లి అనురాధలు అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ రెండవ మహాసభ చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం కందాల రంగారెడ్డి స్మారక భవనంలో దొడ్ల అండాలు అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథులుగా మహిళా సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అవ్వారి రామేశ్వరి బట్టుపల్లి అనురాధ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలపై దాడులు దౌర్జన్యాలు జరుగుతున్న ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. చిన్నపిల్లలని చూడకుండా కామంతో అత్యాచారాలు, హత్యలు దౌర్జన్యాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యంతోనే మహిళలకు రక్షణ లేకుండా పోయిందని దుయ్యబట్టారు. భవిష్యత్తులో మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళలని చైతన్య పరుస్తూ, పోరాటాలు నిర్వహిస్తామన్నారు. అనంతరం మహిళా సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షురాలిగా చింతకింది శారద, కార్యదర్శిగా ఎండీ రేష్మ, దొడ్ల అండాలు, అర్షియా బేగం, కె హేమలత, భారతమ్మ, భాగ్యలక్ష్మి, చింతల రజిత, లలితలను ఎన్నుకున్నారు.

# కాప్రా ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**జర్నలిజం విలువలకు కట్టుబడి ఉండాలి: మోతె వెంకట్ రెడ్డి**



ప్రజాస్ఫూర్తి , కాప్రా : కాప్రా ప్రెస్ క్లబ్ ను గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రింట్ ,ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు క్లబ్ లో ఉన్న మెజారిటీ సభ్యుల ఏకగ్రీవ ఆమోదంతో ఎన్నికల అధికారి మోతె వెంకట్ రెడ్డి ప్రకటించారు.ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా వల్లోజు శ్రీనివాస్, కార్యనిర్వాహక అధ్యక్షులుగా బి. విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా వేముల శంకర్, ఉపాధ్యక్షులుగా ఆదిమూలం శ్రీనివాస్,ఎండి అక్బర్, ఏ. నటరాజ్, జి.గోపాల్ గౌడ్, కోశాధికారిగా రుద్రగోని నర్సింగ్ గౌడ్, సంయుక్త కార్యదర్శులుగా బసంత్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, సురేష్ , ప్రశాంత్, కార్య నిర్వహక కార్యదర్శులుగా వెంకట్ ,చుక్క రమేశ్ లు కార్యవర్గ సభ్యులుగా, రవి కిరణ్, దిలీప్, విజయ్, ప్రధాన సలహాదారునిగా మోతె వెంకటరెడ్డి, సలహా దారులుగామెరుగు చంద్రమోహన్, టి.మల్కయ్య, జి. చంద్రమౌళి, జ్యోతిర్మయి చారి, సహదేవ చారి, కేసీ మోహన్, శ్రీనివాసరావు, కడియాల రమేష్, సత్యనారాయణ, శనిగరం అశోక్, సీర శ్రీనివాస్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జర్నలిస్ట్ మిత్రులందరూ జర్నలిజం విలువలకు కట్టుబడి పనిచేయాలని ఈ సందర్భంగా మోతె వెంకట్ రెడ్డి సూచించారు.అలాగే అందరూ ఏకతాటిపై ఉన్నప్పుడే మన సమస్యల పరిష్కారానికి మార్గం సుగమ మవుతుందని ఆయన తెలిపారు.

# శ్రీ నాగలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కి రూ.50 వేలు అందజేత

శేరిలింగంపల్లి, (ప్రజాస్ఫూర్తి) : పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మ బండ దత్తాత్రేయ కాలనీలో గల శ్రీ నాగలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కి స్థల సేకరణలో భాగంగా రూ.50 వేలు విరాళాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ జన్మదిన్నాన్ని పురస్కరించుకొని ఆలయ అభివృద్ధి కోసం రూ. 50 వేలు విరాళంగా ఇచ్చామని తెలిపారు. ఎమ్మెల్యే ఆయురారోగ్యాలతో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నాగభూషణం, అరుణ్, నాయకులు పి మహేష్, వెంకటకృష్ణ, సుధాకర్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# సీరోల్ ప్రభుత్వ పాఠశాలకు కిసాన్ పరివార్ సంస్థ ఆర్థిక సహాయం



ప్రజాస్ఫూర్తి, మహబూబాబాద్ జిల్లా : మహబూబాబాద్ జిల్లా సీరోల్ మండలం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఫ్యాన్స్ ,లైట్స్,వాటర్ ప్లాంట్ , బాత్రూమ్ పునరుద్ధరణ కోసం,పెయింటింగ్ కొరకు కిసాన్ పరివార సంస్థ సీఈఓ డాక్టర్ వివేక్ ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో సంస్థ సీఈఓ డాక్టర్ వివేక్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మితమవుతుందని, కానీ దేశాన్ని నిర్మించే విద్యార్థులకు, తరగతి గదిలో సకల సౌకర్యాలు ఉండాలని, విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని తన ట్రస్ట్ నుండి 3 లక్షల రూపాయలు విడతలవారీగా అందిస్తామని అన్నారు. విద్యార్థులకు ఉపయోగపడే స్కిల్ డెవలప్మెంట్ ఇనిస్ట్యూట్ కూడా తయారు చేయాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. స్కిల్ డెవలప్మెంట్ ట్రైనర్ అవసరమైతే హైదరాబాద్ నుండి పంపిస్తానన్నారు. విద్యార్థులకు ఏ కష్టం వచ్చినా నేను ముందుంటానని డాక్టర్ వివేక్ తెలిపారు.పాఠశాల అభివృద్ధికి కోసం కిసాన్ పరివార్ సంస్థ భాగ్యస్వాములైనందుకు సీరోల్ మండల విద్యార్థులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో భూపాల్ నాయక్ టీమ్ సభ్యులు, సిరోల్ మండల ఇంఛార్జి, బానోత్ విష్ణు నాయక్, కురవి మండల ఇంఛార్జి భీమా నాయక్,శివవర్మ నాయక్, మరిపెడ మండల ఇంఛార్జి ఎడలి వెంకన్న,వెంకటేశ్వర్లు, డోర్నకల్ మండల ఇంఛార్జి రామ్మూర్తి నాయక్, నరసింహుల పేట గణేష్, హరిబాబు, రంగన్న గౌడ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# భారత్ విభూషణ్ అవార్డు పొందిన సుజిత్ మోహన్ ను అభినందించిన ఎమ్మెల్యే



శేరిలింగంపల్లి, (ప్రజాస్ఫూర్తి) : భారత్ విభూషణ్ అవార్డు , నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్, లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ , డాక్టరేట్ ఇన్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ తదితర అవార్డులు పొందిన పాపిరెడ్డి నగర్ కు చెందిన కురిపి కుమారుడు సుజిత్ మోహన్ గురువారం తెలంగాణ పిఎసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరేకెపూడి గాంధీ ని పాపిరెడ్డి నగర్ సీనియర్ నాయకుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డితో కలిసి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ సుజిత్ మోహన్ ను ఆయన తండ్రి ని అభినందించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఇదే స్ఫూర్తిని మున్ముందు కొనసాగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి, సింగిరెడ్డి భూపాల్ రెడ్డి, ఎల్లం నాయుడు, సతీష్ గుప్త, శ్రీకాంత్, సునీల్ , ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంబీబీఎస్ విద్యార్థిని చదువుకి బాసటగా ఉప్పల్ ఎమ్మెల్యే



ప్రజాస్ఫూర్తి , కాప్రా : హబ్సిగూడ డివిజన్ వెంకట్ రెడ్డి నగర్ కి చెందిన జంగ రవి కూతురు జంగ రీతు ప్రసన్న లక్ష్మి అరుంధతి మెడికల్ కాలేజీ దుందిగల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ఉప్పల్ శాసనసభ్యుడు బండారు లక్ష్మారెడ్డి తన స్వంత నిధులతో బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంబీబీఎస్ కి అయ్యే ఫీజు రూ.29,000 ల చెక్కు వారి ఇంటికి వెళ్లి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఎవరైనా ఎంబీబీఎస్ సీటు సాధిస్తే ఫీజు మొత్తం తానే చెల్లిస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ప్రభాకర్ రెడ్డి , కాలేరు నవీన్, డివిజన్ మాజీ అధ్యక్షుడు డా. బివి చారి , మాజీ ప్రధాన కార్యదర్శి సోమి రెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జక్క రాంరెడ్డి మృతి పట్ల సంతాపం



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మండలం దేవాలమ్మ నాగారం మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు జక్క యాదిరెడ్డి తండ్రి జక్క రాంరెడ్డి దశదిన కర్మ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి గురువారం హాజరయ్యారు. ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. రామ్ రెడ్డి మృతి పట్ల శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు జక్క సుధాకర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ బొమ్మ మైసయ్య, మండల కాంగ్రెస్ నాయకులు సుర్వి శ్రీనివాస్ గౌడ్, కల్లెం దయాకర్ రెడ్డి, బొమ్మ తిరుమల్, అధిమూలం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


# శ్రీ కంతమహేశ్వర స్వామి దేవాలయం వద్ద సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

**: - వెన్ రెడ్డి రాజు**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం 14వ వార్డులోని శ్రీ కంతమహేశ్వర స్వామి దేవాలయం చుట్టూ నిర్మించ తలపెట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులకు చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, స్థానిక కౌన్సిలర్ సందగళ్ళ విజయ్ సతీష్, రామాలయం చైర్మన్ మురళి, నాయకులు ఊడుగు శ్రీనివాస్, మునుకుంట్ల సత్యనారాయణ, చింతకింది అంజయ్య, ఉడుగు మల్లేష్, ఉష్కాగుల రమేష్, చెవగోని వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# కలెక్టరేట్ లో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



ప్రజాస్ఫూర్తి, మహబూబాబాద్ జిల్లా : శ్రీ మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ హాజరై వాల్మీకి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, జడ్పీ సీఈవో పురుషోత్తం, డిడి గ్రౌండ్ వాటర్ వి.సురేష్, డిఎఫ్ఓ వీరన్న, కలెక్టరేట్ సూపరిండెంట్లు మదన్ గోపాల్, బాలకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్‌రావు బంధువులపై చీటింగ్ కేసు



హైదరాబాద్: మాజీ మంత్రి హరీష్‌రావు బంధువులపై చీటింగ్ కేసు నమోదైంది. తన ప్రాపర్టీలో అక్రమంగా ఉంటున్నారని దండు లచ్చిరాజు ఆరోపిస్తున్నారు. తన్నీరు గౌతం, బోయినిపల్లి వెంకటేశ్వర రావు, గోని రాజకుమార్ గౌడ్, గారపాటి నాగరవి, జంపన ప్రభావతి, తన్నీరు పద్మజారావుపై మియాపూర్ పీఎస్‌లో ఆయన ఫిర్యాదు చేశారు. బ్లాంక్ చెక్, బ్లాంక్ ప్రామిసరీ నోటు తీసుకుని హరీష్‌రావు బంధువులు చీటింగ్‌కు పాల్పడ్డారని.. తనకు తెలియకుండానే తన ఇంటిని అమ్మేశారంటూ జంపన ప్రభావతిపై లచ్చిరాజు ఆరోపిస్తున్నారు. తనకు వ్యతిరేకంగా ఇంజక్షన్ ఆర్డర్ తెచ్చారని.. ఈ విషయంపై 2019 నుంచి పోరాడుతున్నానని లచ్చిరాజు అంటున్నారు.

# కుత్బుల్లాపూర్ బిజెపి లో ఎం జరుగుతుంది

## నాయకుల మధ్య సమన్వయం కొరవడిందా..? అధిష్టానం అండదండలు ఎవరికి

(ప్రజాస్ఫూర్తి, కుత్బుల్లాపూర్)

సిద్ధాంతం పట్ల నిబద్ధత కలిగిన నాయకత్వం, క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలకు నిలయం బీజేపీ పార్టీ. కానీ కుత్బుల్లాపూర్ బీజేపీ లో అందుకు పూర్తి విరుద్ధంగా ఉన్నట్లు కనిపిస్తుంది. నాయకుల తీరుతో కార్యకర్తల్లో గందరగోళ పరిస్థితి నెలకొంది. ఒక నాయకుడు బీజేపీ లెటర్ ప్యాడ్ పై భూ కబ్జాలపై, అక్రమ నిర్మాణాలపై అధికారులకు పిర్యాదు చేస్తుండగా మరో నాయకుడు అదే బీజేపీ లెటర్ ప్యాడ్ తో అధికారులకు పిర్యాదు చేస్తున్న వ్యక్తిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించడం నియోజకవర్గం లో చర్చనీయాంశంగా మారింది.

**నాడు పదవి నుంచి - నేడు పార్టీ నుంచి**

బీజేపీ పార్టీ లో నిజాంపేట్ లో మొదలైన ముసలం నేడు కుత్బుల్లాపూర్ మొత్తం ప్రభావం చూపుతున్నట్టుగా కనిపిస్తుంది. విద్యార్థి దశ నుండి బీజేపీ లో పనిచేసిన ఆకుల సతీష్ నిజాంపేట్ లో క్రియాశీలకంగా బాధ్యతలు నిర్వహించాడు. కొన్ని నెలల క్రితం సతీష్ తోపాటు మరి కొందరిని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పదవుల నుండి తొలగించారు. గతంలో గ్రామ పంచాయతీ లుగా ఉన్న మూడు ప్రాంతాలకు నూతన అధ్యక్షులను పార్టీ నాయకులు నియమించారు. ఒంటెద్దు పోకడలతో పార్టీ లో సీనియర్లను లెక్క చేయడం లేదని పార్టీ కి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కబ్జాలు, అక్రమ నిర్మాణాలపై అధికారులకు ఫిర్యాదు చేస్తున్నాడననే అభియోగం పై ఆయనను పదవి నుంచి తొలగించారని ప్రచారం జరిగింది. తాజాగా బుధవారం బీజేపీ అర్బన్ జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్ మల్లారెడ్డి పేరుతో ఆకుల సతీష్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నామని ఆయన కు పార్టీ కి సంబంధం లేదని ఒక ప్రకటన వెలువడింది. అధికారులకు ఆయన బీజేపీ పేరుతో ఇచ్చే ఫిర్యాదు లకు పార్టీ కి ఎలాంటి సంబంధం లేదని అందులో పేర్కొన్నారు. ఇదిలా ఉండగా తనను పార్టీ నుంచి తొలగించే అధికారం జిల్లా నాయకత్వంకు లేదని పార్టీ రాజ్యాంగం వాళ్ళు తెలుసుకోవాలని ఆకుల సతీష్ స్పందించడం మరింత చర్చంశనీయమైంది.

నడిపించే నాయకుడేడి సంస్థాగత ఎన్నికలకు సమయం సమీపిస్తుండగా పార్టీలో ఇలాంటి వాతావరణం ఇబ్బందికరమైన విషయం అని చెప్పవచ్చు. నాయకులు, కార్యకర్తలు సమన్వయం తో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయాల్సిన సమయంలో ఎవరికీ వారు పార్టీ గ్రూప్ లుగా విడిపోతున్నారు. పార్టీ శ్రేణులను ఏకతాటిపై నడిపించే సామర్థ్యం వున్న నాయకులు లేకపోవడంతోనే ఇలా ఎవరి గోల వారిదే అన్నట్టుగా కుత్బుల్లాపూర్ బీజేపీ పార్టీ ఉందని కొందరు నాయకులు బాహటంగా అనుకుంటున్నారు. క్రియాశీలకంగా పనిచేస్తున్న వారి మెతక వైకరితో పార్టీ కి నష్టం వాటిల్లుతుందని,పార్టీ ఆదేశాలు పాటించని వారిపై కఠినంగా వ్యవహరించి నిర్ణయం తీసుకునే బలమైన నేత బీజేపీ కి అవసరం ఉందని పార్టీ శ్రేణులు కోరుతున్నారు.

# కొమరం భీమ్ 84 వ వర్ధంతి వేడుకలు



ప్రజాస్ఫూర్తి,మహబూబాబాద్ జిల్లా: మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేట గ్రామపంచాయతీ పరిధిలో ఆదివాసి కుల దొర పటేల్లు వీసం రాంమ్మూర్తి, వట్టం వెంకటేష్, మెస్సు సురేష్ ఆధ్వర్యంలో కొమరం భీమ్ 84 వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ హాజరై కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం భూక్య ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ కొమరం భీమ్ ఆదివాసీ ఆత్మగౌరవ ప్రతీక అన్నారు. తెలంగాణా సాయుధ పోరాట స్ఫూర్తి ప్రదాత అని కొనియాడారు. కొమరం భీమ్ జెల్ జంగిల్ జమీన్ నినాదంతో ఆదివాసులను ఐక్యం చేసి పోరాటం చేసిన మహనీయుడని, నిజాం పరిపాలనలో ఆదివాసి ప్రజలపై,మహిళలపై హత్యలు అత్యాచారాలు చేస్తున్న క్రమంలో ముందుండి పోరాడిన పోరాట యోధుడని, అలాంటి గొప్ప నాయకుడిని మనందరం స్ఫూర్తిగా తీసుకొని మన రాబోయే తరాలను ముందుకు నడపాలని, ఇతరులు మన జాతీ పై కానీ, మనపై గాని దాడి చేస్తే పార్టీలకు అతీతంగా ఏకమై ఎదుర్కోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ ఉపాధ్యక్షులు రావూరి రామచంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు చాట్ల సంపత్, పూసం వెంకటేశ్వర్లు, కారు పోతుల రాంమ్మూర్తి, బొమ్మగంటి రాంబాబు, చల్ల సురేష్, బోడ సాయి, దాసరి వీరభద్రం, మెస్సు రామయ్య, పోలయిన నాగేశ్వరరావు, కొట్టం వీరస్వామి, కుంజ వెంకటేష్, తాటి సారయ్య, వాసం,బాయ్యమ్మ, ఈసాల స్వరూప, గట్టు శీను, వున్నం రామయ్య, పసుపులేటి సతీష్, పుల్లూరి బాలరాజు, ఈసం రాజు, పులసం రమేష్, దారం వీరెంకులు , ఇర్ప సాంబశివరావు,వట్టం సాంబశివరావు, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఇకపై తిరుమలలో అవి తప్పనిసరి..



ప్రఖ్యాత పుణ్యక్షేత్రం తిరుమలలో భక్తుల రద్దీ స్వల్పంగా తగ్గింది. గురువారం నాడు 58,637 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారిలో 21,956 మంది తలనీలాలు సమర్పించారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 3.69 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది.

వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 26 కంపార్టుమెంట్లు నిండిపోయాయి. టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి 12 నుంచి 14 గంటల సమయం పట్టింది. కంపార్ట్‌మెంట్లల్లో వేచి ఉన్న భక్తులకు టీటీడీ సిబ్బంది అన్నప్రసాదాలు, మజ్జిగ, మంచినీరు, అల్పాహారాన్ని పంపిణీ చేశారు.

తిరుమలలో రోజురోజుకూ పెరిగిపోతున్న వాహనాల రద్దీపై టీటీడీ అధికారులు ఎట్టకేలకు దృష్టి సారించారు. వాహనాల పార్కింగ్, వాటి నియంత్రణ కోసం కొన్ని కీలక నిర్ణయాలను తీసుకున్నారు. ప్రత్యేకంగా తిరుమలలో ఇంటిగ్రేటెడ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ వ్యవస్థ (టీఐటీఎంఎస్)ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

వాహనాల రద్దీపై టీటీడీ అదనపు కార్యనిర్వహణాధికారి సీహెచ్ వెంకయ్య చౌదరి సమీక్ష నిర్వహించారు. ఇందులో సీవీఎస్వో శ్రీధర్, తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు, టీటీడీ విజిలెన్స్, పోలీసులు, ఆర్టీఏ, టౌన్ ప్లానింగ్ విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. తిరుమల ట్రాఫిక్ మేనేజ్‌మెంట్‌పై స్వల్ప కాలిక, దీర్ఘకాలిక ప్రణాళికలపై చర్చించారు.

ఏపీఎస్ఆర్టీసీ సహా టీటీడీ, విజిలెన్స్, పోలీసులు, ఆర్టీఏ, టౌన్ ప్లానింగ్, ఇంజినీరింగ్, రెవెన్యూ, రవాణా విభాగాల జనరల్ మేనేజర్లతో ఓ కమిటీని ఏర్పాటు చేయాలని వెంకయ్య చౌదరి ఆదేశించారు. వారం రోజుల్లోగా వాహనాల రద్దీని నివారించడానికి అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వాలని అన్నారు.

□తిరుమలలో వాహనాల రాకపోకలు అధికంగా ఉండే గోకులం, ఏటీసీ, రామ్ బగీచా వంటి మరిన్ని ప్రాంతాలను గుర్తించాలని సూచించారు. తిరుమలకు రావడానికి భక్తులు వినియోగించే ప్రైవేట్ వాహనాలు, ట్యాక్సీలను కేటగిరీలుగా విభజించాలని వాటికి బోర్డులు నిర్దుష్ట పార్కింగ్ ప్రదేశాన్ని నిర్దేశించాలని ఆదేశించారు.

□తిరుమలలో భవిష్యత్తులో చేపట్టబోయే నిర్మాణాల్లో పార్కింగ్ సౌకర్యం తప్పనిసరి చేయాల్సి ఉంటుందని, అలాగే మల్టీ లెవెల్ పార్కింగ్ స్థలాలను నిర్మించాల్సిన అవసరం ఉందని వెంకయ్య చౌదరి అన్నారు. □ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించేలా విస్తృతంగా ప్రచారం చేయాలని, వాటిని అతిక్రమించే ట్యాక్సీ డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

# మా ఉద్యోగాలను కన్వర్షన్ చేయాలి

**ఎన్పీడీసీఎల్ ఎదుట ఆర్టిజన్ల మహాధర్నా**

*** హనుమకొండ నక్కలగుట్టలోని విద్యుత్తు భవన్ ముందు ధర్నా చేస్తున్న ఆర్టిజన్లు**

వరంగల్ : విద్యుత్తు శాఖలో ఒప్పంద ప్రాతిపదికన విధులు నిర్వహిస్తున్న తమను అర్హతల ప్రకారం శాశ్వత ఉద్యోగులుగా కన్వర్షన్ చేయాలని గురువారం హనుమకొండలోని ఎన్పీడీసీఎల్ కార్యాలయం ఎదుట ఆర్టిజన్లు మహాధర్నా నిర్వహించారు. తెలంగాణ విద్యుత్తు ఆర్టిజన్ల కన్వర్షన్ ఐకాస 'హలో ఆర్టిజన్.. చలో వరంగల్' నినాదంతో ఇచ్చిన పిలుపు మేరకు ఎన్పీడీసీఎల్ పరిధిలోని అన్ని సర్కిళ్ల నుంచి వారు తరలివచ్చారు. హనుమకొండ పబ్లిక్ గార్డెన్ నుంచి ర్యాలీగా బయలుదేరి నక్కలగుట్టలోని విద్యుత్తు భవన్‌కు చేరుకొని, రోడ్డుపై బైఠాయించారు. ఐకాస ఛైర్మన్ ఈశ్వర్‌రావు మాట్లాడుతూ.. ''గత ప్రభుత్వం 2017లో ఎన్పీడీసీఎల్ పరిధిలో 23,667 మందిని ఆర్టిజన్ పేరుతో ఒప్పంద కార్మికులుగా నియమించింది. వారిలో 19,587 మంది మిగిలారు. కొందరు ఉద్యోగ విమరణ చేయగా.. మరికొందరు మృతి చెందారు. విద్యార్హతల మేరకు అందరినీ శాశ్వత ఉద్యోగులుగా కన్వర్షన్ చేయాలి'' అని డిమాండ్ చేశారు. ఐకాస కన్వీనర్ వజీర్ మాట్లాడుతూ గతంలో ఏపీఎస్ఈబీ, ట్రాన్స్‌కో సంస్థల పరిధిలో ఒప్పంద పద్ధతిలో పనిచేసిన గ్రామీణ విద్యుత్తు కార్మికులు, అవుట్‌సోర్సింగ్ సిబ్బందిని క్రమబద్ధీకరించిన విషయాన్ని గుర్తు చేశారు.


# స్టాక్ మార్కెట్లు డౌన్.. వరుసగా మూడోరోజూ..!



**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడోరోజు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని వ్యతిరేక పవనాలతో పాటు విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ కొనసాగుతున్న నేపథ్యంలో నష్టాలబాటపట్టాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 81,758.07 లాభాల్లో మొదలైంది. ఆ తర్వాత కొద్దిసేపటికే నష్టాల్లోకి జారుకున్నది. మళ్లీ సూచీలు దేశలోనూ కోలుకోలేదు. ఇంట్రాడేలో 81,781.40 పాయింట్ల గరిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. అత్యల్పంగా 80,905.64 పాయింట్ల కనిష్ఠానికి చేరుకుంది. చివరకు 494.75 పాయింట్ల నష్టంతో 81,006.61 వద్ద స్థిరపడింది.

నిఫ్టీ 221.50 పాయింట్లు పతనమై.. 24,749.80 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో 1,199 షేర్లు పురోగమించాయి. మరో 2,580 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో బజాజ్ ఆటో, శ్రీరామ్ ఫైనాన్స్, హీరో మోటోకార్ప్, నెస్లే, ఎంఅండ్ఎం, బజాజ్ ఫిన్ సర్వీస్ నష్టపోయాయి. టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, ఎల్అండ్‌టీ, పవర్ గ్రిడ్ కార్ప్, ఎస్‌బీఐ లాభపడ్డాయి. సెక్టార్లలో, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇండెక్స్ ఒకశాతం పడిపోయింది. ఆటో, మీడియా, రియల్టీ రెండు నుంచి మూడుశాతం వరకు తగ్గగా.. మిగతా రంగాల సూచీలన్నీ నష్టాల్లో ముగిశాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక్కొక్కటి ఒకశాతానికి పైగా నష్టపోయాయి.

## ఉద్యోగులకు షాక్.. మెటా మరోసారి లేఆఫ్స్




**న్యూఢిల్లీ:** టెక్ రంగంలో లేఆఫ్స్ పర్వం కొనసాగుతోంది. కరోనా మహమ్మారి వ్యాప్తి సమయంలో మొదలైన లేఆఫ్స్ సంస్కృతి ఇప్పటికీ కొనసాగుతోంది. తొలుత మాంద్యం భయాలతో ఉద్యోగులను ఎడాపెడా పీకేసిన సంస్థలు.. ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కారణంగా ఖర్చులు తగ్గించుకోవడంలో భాగంగా ఉద్యోగులకు ఉద్వాసన పలుకుతున్నాయి. విడతల వారీగా ఉద్యోగులను ఇంటికి పంపుతున్నాయి. తాజాగా ఫేస్‌బుక్ మాతృసంస్థ అయిన మెటా మరోసారి ఉద్యోగుల తొలగింపుకు సిద్ధమైంది.

ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్, రియాలిటీ ల్యాబ్స్ కోసం పనిచేస్తున్న టీమ్‌లతో సహా మెటా వర్స్ అంతటా లే ఆఫ్స్‌ను ప్రకటించింది. అయితే, ఎంత మంది ఉద్యోగులను తొలగిస్తుందనే సమాచారాన్ని మాత్రం సంస్థ వెల్లడించలేదు. రిక్రూటింగ్, లీగల్ ఆపరేషన్.. వంటి వివిధ రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులపై ఈ ప్రభావం పడనున్నట్లు తెలుస్తోంది.

కాగా, మెటా ఇప్పటికే పలుసార్లు ఉద్యోగులకు లేఆఫ్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. 2022లో ఏకంగా 11 వేల మందిపై వేటు వేసింది. ఇక గతేడాది రెండు విడతల్లో సుమారు 10 వేల మందిని ఇంటికి సాగనంపింది. ఇప్పుడు తాజాగా మరోసారి ఉద్యోగుల తొలగింపుకు సిద్ధం కావడం టెక్ ఉద్యోగులను కలవరానికి గురి చేస్తోంది. లేఆఫ్స్ గురించి ఇప్పటికే సదరు ఉద్యోగులకు సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. కంపెనీ సామర్థ్యాన్ని మెరుగుపర్చడంలో భాగంగా సంస్థ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

## బాంబు బెదిరింపులపై కేంద్రం సీరియస్..


### ఇకపై వారి పేర్లు నో-ఫ్లై లిస్ట్‌లో!



**న్యూఢిల్లీ:** భారత విమానయాన సంస్థలకు చెందిన పలు విమానాలకు గత నాలుగు రోజులుగా వరుస బాంబు బెదిరింపులు రావడంతో పలు విమాన సర్వీసులు రూట్ మార్చడంతోపాటు అత్యవసరంగా ల్యాండింగ్ అవుతున్నాయి. ఇలాంటి పనులు చేసే ఆకతాయిల ఆటకట్టించేందుకు కఠిన చర్యలు తీసుకొనే దిశగా పౌర విమానయానశాఖ సన్నద్ధమవుతున్నట్లు సీనియర్ అధికారి తెలిపారు.

గత నాలుగు రోజుల్లో 20పైగా విమానాలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. వీటిలో జాతీయ, అంతర్జాతీయ విమానాలు కూడా ఉన్నాయి. వీటిపై చేపట్టిన విచారణలో అవన్నీ నకిలీవని తేలాయి. దీంతో ఇలాంటి పనులు చేసే ఆకతాయిలను అడ్డుకొనేందుకు పౌర విమానయానశాఖ నడుంబిగించింది. వారిని నో- ఫ్లై లిస్ట్‌లో యాడ్ చేయాలని చూస్తోంది. అంతే కాదు అలాంటి వారికి కఠిన శిక్షలు వేసేలా 'బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ'లో మార్పులు తీసుకురావాలని యోచిస్తోంది. ఈ నిబంధనల్లో మార్పులు చేసేందుకు అభిప్రాయాలను సేకరిస్తోంది.

## హ్యుందాయ్ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ పూర్తి.. క్యూఐబీల నుంచి అత్యధికంగా!




**న్యూఢిల్లీ:** హ్యుందాయ్ మోటార్ ఇండియా పబ్లిక్ ఇష్యూ ఎట్టకేలకు పూర్తి సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. సబ్‌స్క్రిప్షన్ గడువు చివరిరోజు పూర్తి సబ్‌స్క్రిప్షన్ అందుకోవడం గమనార్హం. రూ.27,870 కోట్ల ఐపీఓకు మధ్యాహ్నం 1.21 గంటల నాటికి 1.41 రెట్లు బిడ్లు దాఖలైనట్లు ఎన్ఎస్ఈ డేటా ద్వారా తెలుస్తోంది. ముఖ్యంగా క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్ల కోటా 3.88 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబ్ అయ్యింది. రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 44 శాతం సబ్‌స్క్రిప్షన్ అందుకోగా.. నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల భాగం 39 శాతం సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. నేటితో బిడ్ల దాఖలుకు గడువు ముగియనుంది. సోమవారం యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి కంపెనీ రూ.8,315 కోట్లు సమీకరించింది.

ఎల్ఐసీ కంటే అతిపెద్ద ఐపీఓగా నిలిచిన హ్యుందాయ్ మోటార్.. పబ్లిక్ ఇష్యూలో భాగంగా ఒక్కో షేరు ధరల శ్రేణిని రూ.1865-1960గా నిర్ణయించింది. పూర్తి ఆఫర్ ఫర్ సేల్ రూపంలో షేర్లను విక్రయిస్తున్నారు. తాజా షేర్ల జారీ లేకపోవడం గమనార్హం. దీంతో తొలి రెండ్రోజులు బిడ్ల దాఖలు నెమ్మదిగా సాగింది. మరికొన్ని గంటల్లో సబ్‌స్క్రిప్షన్ గడువు ముగియనుండగా.. పూర్తి సబ్‌స్క్రిప్షన్ అందుకుంది.

# సొంతగడ్డపై టీమిండియా చెత్త రికార్డు..

### తొలి రోజు కివీస్‌దే

**బెంగళూరు:** ప్రపంచ టెస్టు చాంపియన్ ఫైనల్‌కు ఓ సిరీస్ దూరంలో ఉన్న భారత జట్టుకు ఊహించని షాక్. సొంత గడ్డపై బంగ్లాదేశ్‌పై 2-0తో సిరీస్ విజయం అనంతరం న్యూజిలాండ్‌ను ఓ ఆట ఆడుకుంటుందనుకున్న టీమిండియాకు మర్చిపోలేని ఓరోజు. చిన్నస్వామి స్టేడియంలో కివీస్ బౌలర్లు చెలరేగగా అనుభవజ్ఞులైన భారత బ్యాటర్లు చేతులెత్తేశారు.

మ్యాట్ హెన్రీ(5/15), విలియం ఓరూర్కీ(3/22)ల ధాటికి ఏకంగా ఐదుగురు డకౌట్ అయ్యారంటే.. మనోళ్ల ప్రదర్శన ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. డెవాన్ కాన్వే(91) మెరుపు అర్ధ శతకం బాదేయగా న్యూజిలాండ్ 134 పరుగుల ఆధిక్యం సాధించి తొలి టెస్టులో పటిష్ఠ స్థితిలో నిలిచింది. రెండో రోజు ఆట ముగిసే సరికి రచిన్ రవీంద్ర(22), డారెల్ మిచెల్(14)లు క్రీజులో ఉన్నారు.

స్వదేశంలో 18వ టెస్టు సిరీస్ విజయోత్సాహంతో ఉన్న టీమిండియా.. మరోవైపు శ్రీలంక చేతిలో చావు దెబ్బతిన్న న్యూజిలాండ్. ఇంకేముంది చిన్నస్వామి స్టేడియంలో భారత జట్టు దెబ్బకు కివీస్ కుదేలవ్వడం ఖాయం అనుకున్నారంతా. టాస్ గెలిచి ప్రత్యర్థి బౌలర్లను ఉతికారేయాలనుకున్న కెప్టెన్ రోహిత్ శర్మ అంచనా తప్పింది. తొలి సెషన్‌లో చూస్తుండగానే న్యూజిలాండ్ పేసర్లు చకచకా వికెట్లు పడగొట్టేశారు. సౌథీ సూపర్ బంతితో హిట్‌మ్యాన్‌ను బౌల్డ్ చేసి కివీస్‌కు శుభారంభమిచ్చాడు. ఆ తర్వాత.. వచ్చిన విరాట్ కోహ్లీ(0)ని కొత్త కుర్రాడు విల్ ఓ రూర్కీ(4/22) బోల్తా కొట్టించాడు.. ఆ వెంటనే సర్ఫరాజ్ ఖాన్(0)ను మ్యాట్ హెన్రీ(5/15) డకౌట్‌గా వెనక్కి పంపాడు.





వరుసగా ముగ్గురు ఔట్.. స్టేడియంలో అంతా నిశబ్దం. ఆ సమయంలో ఓపెనర్ యశస్వీ జైస్వాల్(13), రిషభ్ పంత్(20)లు నాలుగో వికెట్‌కు 21 పరుగులు జోడించి ఆశలు రేపారు. కానీ, హెన్రీ, రూర్కీలు లైన్ అండ్ లెంగ్త్, స్వింగ్‌తో యశస్వీ, పంత్‌ను పెవిలియన్ పంపి.. టీమిండియాను కోలుకోలేని దెబ్బతీశారు. ఈ ఇద్దరి ధాటికి ఏకంగా ఐదుగురు సున్నా చుట్టేశారు. ఆఖర్లో కుల్దీప్ యాదవ్(4) వికెట్ తీసిన హెన్రీ ఐదో వికెట్ ఖాతాలో వేసుకున్నాడు. అంతే.. సొంతగడ్డపై టీమిండియా తొలిసారి 46 పరుగులకే ఆలౌట్ అయింది.

#### కాన్వే దూకుడు

భారత్‌ను 46కే కుప్పకూల్చిన కివీస్‌కు ఓపెనర్ డెవాన్ కాన్వే(91), టామ్ లాథమ్(14)లు అదిరే ఆరంభమిచ్చారు. మనోళ్లు తడబడిన చోట బుమ్రా, సిరాజ్‌లను సమర్థంగా ఎదుర్కొన్న ఈ ఇద్దరూ కివీస్ స్కోర్ బోర్డును ఉరికించారు. కుల్దీప్ యాదవ్ ఓవర్లో లాథమ్ ఎల్బీగా ఔటైనా కాన్వే మాత్రం జోరు తగ్గించలేదు. విల్ యంగ్(33)తో కలిసి విలువైన భాగస్వామ్యం నెలకొల్పాడు. అయితే.. సెంచరీ దిశగా దూసుకెళ్తున్న కాన్వేను అశ్విన్ బౌల్డ్ చేశాడు.

ఆఖరి సెషన్‌లో రచిన్ రవీంద్ర(22 నాటౌట్), డారిల్ మిచెల్(14 నాటౌట్)లు మరో వికెట్ పడకుండా జాగ్రత్త పడ్డారు. దాంతో, తొలి రోజు ఆట ముగిసే సరికి న్యూజిలాండ్ 3 వికెట్ల నష్టానికి 180 పరుగులు చేసి.. 134 రన్స్ ఆధిక్యంలో నిలిచింది. ఈ మ్యాచ్‌లో టీమిండియా పట్టు సాధించాలంటే మూడో రోజు బుమ్రా, కుల్దీప్, అశ్విన్‌లు చెలరేగాల్సిందే.


## సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను వదిలేస్తున్నా..

### డేల్ స్టెయిన్ కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ:** సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను వదిలేస్తున్నట్లు డేల్ స్టెయిన్ ప్రకటించాడు. గత సీజన్‌లోనే వ్యక్తిగత కారణాల వల్ల ఎస్ఆర్‌హెచ్‌కు దూరమైన అతడు..

కొత్త ఎడిషన్‌కు అందుబాటులో ఉండనని స్పష్టంచేశాడు. అయితే, సౌతాఫ్రికా 20 లీగ్‌లో సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్‌కు మాత్రం బౌలింగ్ కోచ్‌గా ఉంటానని వెల్లడించాడు. గత రెండుసార్లు ఈస్టర్న్ కేప్ ఛాంపియన్‌గా నిలిచింది. హ్యాట్రిక్ సాధించేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపాడు.

'క్రికెట్ అనౌన్స్‌మెంట్. సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ధన్యవాదాలు. గత కొన్నేళ్లుగా బౌలింగ్ కోచ్ అవకాశం ఇచ్చినందుకు రుణపడి ఉంటా. దురదృష్టవశాత్తూ ఐపీఎల్ 2025 సీజన్ కోసం ఎస్ఆర్‌హెచ్‌తో కలిసి పనిచేయలేకపోతున్నా. కానీ, ఎస్ఏ 20 లీగ్‌లో మాత్రం సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్‌తో పనిచేస్తా. ఇప్పటికే మేం రెండుసార్లు విజేతగా నిలిచాం. దానిని హ్యాట్రిక్ చేస్తామన్న నమ్మకం ఉంది" అని స్టెయిన్ వెల్లడించాడు. డేల్ కేవలం కోచ్‌గానే కాకుండా సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకూ ప్రాతినిధ్యం వహించాడు. టైటిల్ విజేతగా నిలిచిన 2016 సీజన్‌తోపాటు 2018లో




ఫైనల్స్‌కు వెళ్లడంలో డేల్ కీలక పాత్ర పోషించాడు. గత సీజన్‌లో డేల్ స్థానంలో న్యూజిలాండ్ మాజీ పేసర్ జేమ్స్ ఫ్రాంక్లిన్‌ను ఎస్ఆర్‌హెచ్ తాత్కాలిక బౌలింగ్ కోచ్‌గా నియమించింది. ఇప్పుడు డేల్ స్థానంలో అతడికే పూర్తిస్థాయి పగ్గాలు అప్పగించే అవకాశం లేకపోలేదు.


## పృథ్వీ షాకు షాక్..

### ముగ్గురినే రిటైన్ చేసుకున్న ఢిల్లీ!

**న్యూఢిల్లీ:** ఐపీఎల్ 2025 మెగా వేలం కోసం రిటెన్షన్ రూల్స్‌ను బీసీసీఐ ఇప్పటికే ప్రకటించింది. ప్రతీ ఫ్రాంచైజీకి ఆరుగురు ప్లేయర్లను రిటైన్ చేసుకునే అవకాశం కల్పించింది.

ఇందులో ఒకరైనా అన్‌క్యాప్డ్ ప్లేయర్ (జాతీయ జట్టుకు ఆడని ఆటగాడు) ఉండాలి. విదేశీ ఆటగాళ్లపై బీసీసీఐ ఎలాంటి పరిమితి విధించలేదు. అయితే తొలి ఐదుగురు ఆటగాళ్లకు కలిపి గరిష్ఠ పరిమితి రూ.75 కోట్లుగా నిర్ణయించింది. ఈ మొత్తం నుంచి తమకు నచ్చిన విధంగా ఖర్చు చేసుకునే అవకాశం ఫ్రాంచైజీలకు ఉంది. ఫ్రాంచైజీల పర్స్ వాల్యూను రూ.120 కోట్లకు పెంచింది.

ఫ్రాంచైజీలు తాము రిటైన్ చేసుకున్న ఆటగాళ్ల జాబితాను సమర్పించడానికి అక్టోబర్ 31ని బీసీసీఐ డెడ్‌లైన్‌గా విధించింది. ఈ క్రమంలోనే ఢిల్లీ క్యాపిటల్స్ తాము రిటెన్షన్ చేసుకునే ఆటగాళ్ల జాబితాను ఇప్పటికే బీసీసీఐకి సమర్పించినట్లు ఓ ప్రముఖ క్రీడా వెబ్‌సైట్ పేర్కొంది. కెప్టెన్ రిషబ్ పంత్‌ని రూ.18 కోట్లు, ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్‌ను రూ.14 కోట్లు, స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌ను రూ.11 కోట్లకు రిటైన్



చేసుకుంటుందని సమాచారం. గత సీజన్‌లో రాణించిన విదేశీ ప్లేయర్స్ జేక్ ఫ్రేజర్ మెక్‌గర్క్, ట్రిస్టన్ స్టబ్స్‌లను ఆర్‌టీఎం ద్వారా తీసుకోవాలని భావిస్తోందట.

ఇక ఓపెనర్ పృథ్వీ షాను ఐపీఎల్ 2025 వేలంలోకి వదిలేసేందుకు ఢిల్లీ క్యాపిటల్స్ సిద్ధమైందట. 2018 నుంచి ఢిల్లీకి ఆడుతున్న షా.. ఐపీఎల్ 2024లో పూర్తిగా విఫలమయ్యాడు. చెప్పుకోదగ్గ ఒక్క ఇన్నింగ్స్ కూడా ఆడలేదు. దాంతో అతనిపై వేటు వేసేందుకు ఢిల్లీ మేనేజ్‌మెంట్ సిద్ధమైందని తెలుస్తోంది. అక్టోబర్ 31 లోపు పూర్తి వివరాలు తెలియరానున్నాయి.

## మెంటార్ విశ్వనాథన్ ఆనంద్‌పై గెలిచి.. సహచరుడి చేతిలో ఓడిన ప్రజ్ఞానంద

**లండన్:** లండన్ వేదికగా జరుగుతున్న వరల్డ్ చెస్ మాస్టర్స్ 2024లో ప్రజ్ఞానంద సెమీస్‌లో ఓటమి పాలయ్యాడు. అంతకుముందు క్వార్టర్స్‌లో తన మెంటార్ విశ్వనాథన్ ఆనంద్‌ను ప్రజ్ఞానంద ఓడించాడు. అదే జోష్‌లో సెమీస్‌లో అడుగుపెట్టిన అతడికి అర్జున్ ఇరిగైసి నుంచి ఓటమి తప్పలేదు. ఇరిగైసి తొలి గేమ్‌ను గెలిచి ఆధిక్యం సాధించాడు. అయితే, రెండో గేమ్ డ్రాగా ముగించారు. దీంతో 1.5 - 0.5 తేడాతో అర్జున్ విజయం సాధించి ఫైనల్‌కు దూసుకెళ్లాడు. తుది పోరులో మాక్సిమ్ వాచీర్‌తో అర్జున్ తలపడనున్నాడు.

గురువునే ఓడించినా..

సెమీస్‌కు వచ్చే క్రమంలో ప్రజ్ఞానంద తన గురువు విశ్వనాథన్ ఆనంద్‌పై గత మంగళవారం



జరిగిన పోరులో విజయం సాధించాడు. రెండు క్లాసికల్ గేమ్స్‌లో ఆనంద్, ప్రజ్ఞానంద తలపడ్డారు. రెండు గేమ్‌లూ డ్రాగా ముగిశాయి. తొలి గేమ్‌లో ప్రజ్ఞానంద తెల్ల పావులతో బరిలోకి దిగాడు. ఆనంద్ నల్లపావులతో ఆడి డ్రాగా ముగించాడు. ఇక రెండో గేమ్‌లో ఆనంద్ డిఫెన్స్‌కే ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వగా ప్రజ్ఞానంద దూకుడుగా ఆడాడు. కానీ, అది కూడా డ్రా దిశగా సాగింది. విజేతను తేల్చే కీలకమైన (ఆర్మగెడ్డన్) పోరులో ఆనంద్‌ను ప్రజ్ఞానంద ఓడించాడు. ఆనంద్ నల్లపావులతో ఆడి.. డ్రా దిశగా తీసుకెళ్లినా ప్రజ్ఞానంద మాత్రం అంగీకరించలేదు. చివరికి ఆనంద్‌పై ప్రజ్ఞానంద ఆధిక్యం సాధించాడు.

# 'ఎమర్జెన్సీ' రిలీజ్‌కు లైన్ క్లియర్..

బాలీవుడ్ క్వీన్ కంగనా రనౌత్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కించిన పొలిటికల్ డ్రామా 'ఎమర్జెన్సీ'. జూలైలో విడుదల కావాల్సిన ఈ మూవీ పోస్ట్ పోన్ అవుతూ వస్తోంది. గతనెల సెప్టెంబర్ 6న థియేటర్లలోకి వస్తుందని భావించినప్పటికీ.. ఊహించని విధంగా మరోసారి వాయిదా అయ్యింది. దీంతో ఇప్పట్లో విడుదలయ్యే అవకాశం లేదని ఫ్యాన్స్ అంతా ఫిక్స్ అయిపోయారు. తాజాగా, తన అభిమానులకు కంగనా రనౌత్ తీపి కబురు చెప్పింది. ఎమర్జెన్సీ చిత్రానికి సెన్సార్ బోర్డు సర్టిఫికేట్ జారీ చేసినట్లు ఎక్స్ (ట్విటర్) వేదికగా ప్రకటించింది. మా చిత్రబృందం సెన్సార్ పూర్తి చేసుకుందని, త్వరలోనే విడుదల తేదీని ప్రకటిస్తామని పేర్కొంది. ఈ విషయంలో మీ సహనానికి, మద్దతుకు ధన్యవాదాలు అంటూ పోస్ట్ చేసింది. కాగా, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ హయాంలో విధించిన ఎమర్జన్సీ ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించారు. దీంతో ఈ మూవీపై ఓ వర్గం సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తమను చెడుగా చిత్రీకరించారంటూ ఈ చిత్రంపై ఫిర్యాదు చేశారు. అంతే కాకుండా సెన్సార్ బోర్డ్ సైతం కొన్ని సీన్స్ కట్ చేయాలని చిత్రబృందానికి సూచించింది. అందువల్లే ఎమర్జెన్సీ వాయిదా పడుతూ వచ్చింది.







# మంచులక్ష్మి 'ఆదిపర్వం' వచ్చేస్తోంది..

మంచు లక్ష్మి తాజాగా ప్రధాన పాత్రలో నటించిన మూవీ 'ఆదిపర్వం'. ఎస్తేర్, శివ కంఠమనేని కీలక పాత్రలు పోషించారు. ఎర్రగుడి నేపథ్యంలో అమ్మవారి చుట్టూ అల్లుకున్న పీరియాడిక్ ప్రేమకథతో గ్రాఫిక్స్ ప్రధానంగా 'ఆదిపర్వం' చిత్రాన్ని డైరెక్టర్ సంజీవ్ మేగోటి రూపొందిస్తున్నారు. ఈ సినిమా ఈ నెల 31న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. 500కు పైగా థియేటర్స్‌లో 'ఆదిపర్వం' సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. కాగా, 1974 90 మధ్య కాలంలో జరిగిన యదార్థ ఘటనల సమాహారంగా 'ఆదిపర్వం' సినిమాను రూపొందించారు. అమ్మోరు, అరుంధతి చిత్రాల తరహాలో దుష్టశక్తికి, దైవశక్తికి మధ్య జరిగే యుద్ధాన్ని ఆసక్తికరంగా అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో, టెక్నికల్ హంగులతో ఈ సినిమాలో చూపించబోతున్నారు. ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచేలా 'ఆదిపర్వం' థియేటర్స్‌లోకి వస్తుందని మేకర్స్ పేర్కొంటున్నారు.

# ఓటీటీలోకి 'మ్యాడ్' ఫేమ్ అనంతిక థ్రిల్లర్ మూవీ

అనంతిక సనీల్‌కుమార్.. 'మ్యాడ్' సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న ఈ ముద్దుగుమ్మ తాజాగా తమిళ్‌లో నటించిన రైడ్ సినిమా ఓటీటీలో విడుదల కానుంది. ఈ మూవీ తెలుగులో కూడా స్ట్రీమింగ్ కానున్నడంతో ఆమె అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. యాక్షన్ థ్రిల్లర్ చిత్రంగా గతేడాదిలో థియేటర్‌లోకి వచ్చిన ఈ మూవీ అనుకున్నంత స్థాయిలో మెప్పించలేకపోయింది. ఈ సినిమాలో శ్రీదివ్య ప్రధాన హీరోయిన్‌గా నటించిగా.. విక్రమ్ ప్రభు హీరోగా మెప్పించారు. రైడ్ టైటిల్‌తో కోలీవుడ్‌లో విడుదలైన ఈ సినిమా ఆహా ఓటీటీలో అదే పేరుతో తెలుగులో స్ట్రీమింగ్ కానుంది. అక్టోబర్ 19 నుంచి ఈ మూవీ అందుబాటులో ఉండనుందని ఒక పోస్టర్‌ను విడుదల చేశారు. కన్నడలో శివరాజ్‌కుమార్ హీరోగా నటించిన సూపర్ హిట్ సినిమా 'తగారు'కు రీమేక్‌గా రైడ్ తెరకెక్కించారు. అనంతిక సనీల్‌కుమార్ కోసమే ఈ చిత్రాన్ని చూసేందుకు తెలుగు ప్రేక్షకుల ఆసక్తిచూపుతున్నారు. యంగ్ టైగర్ ఎన్టీఆర్ బావమరిది నార్నే నితిన్‌తో మ్యాడ్ సినిమాలో కనిపించిన ఈ బ్యూటీకి టాలీవుడ్‌లో మంచి ఆదరణే లభించింది. ఆమె చేతిలో మ్యాడ్ స్క్వేర్, 8 వసంతాలు మూవీస్ ఉన్నాయి. తక్కువ సమయంలోనే మైత్రీ మూవీ మేకర్స్ వంటి భారీ బ్యానర్‌లో ఆమె ప్రధాన పాత్రలో ఛాన్స్ దక్కించుకుంది.



# ఫ్లైట్ లోనూ అనన్య ప్రమోషన్స్

అనన్య నాగళ్ల.. మల్లేశం సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ.. వరుస సినిమాలతో దూసుకెళ్తోంది. తాజాగా అనన్య నటించిన చిత్రం 'పొట్టేల్'. ఈ మూవీలో యువ చంద్రకృష్ణ, అనన్య నాగళ్ల జంటగా నటిస్తున్నారు. సాహిత్ మోత్కూరి డైరెక్షన్‌లో వస్తున్న ఈ చిత్రాన్ని నిశాంక్ రెడ్డి కుడితి, సురేష్ కుమార్ నిర్మించారు. కాగా, పొట్టేల్ చిత్రాన్ని తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో రూపొందించారు. అయితే, ప్రస్తుతం ఈ సినిమా ప్రమోషన్లతో బిజీగా ఉన్నారు మూవీ టీమ్. రిలీజ్ తేదీ దగ్గర పడుతుండడంతో పొట్టేల్ చిత్రబృందం వచ్చినా ఏ అవకాశాన్ని వదులుకోవడం లేదు. ఏకంగా వారు ప్రయాణించే ఫ్లైట్‌లోనే సినిమా ప్రమోషన్స్ నిర్వహించారు. ఫ్లైట్‌లో కూర్చుని ఉన్న ప్రయాణికులకు పొట్టేల్ మూవీ పోస్టర్లను అందజేశారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. 'ఆడ చేస్తాం ఈడ చేస్తాం యాడైన చేస్తాం' అంటూ అనన్య నాగళ్ల వీడియోను ట్విటర్‌లో పంచుకుంది. కాగా.. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం అక్టోబర్ 25న థియేటర్లలో సందడి చేయనుంది.

## ఆ రెండు సినిమాలు ఓకే రోజు..

హీరోయిన్ నిధి అగర్వాల్.. వరుస సినిమాల షూటింగ్‌లతో బిజి బిజీగా ఉంది. ఈ అమ్మడు ప్రస్తుతం టాలీవుడ్‌లో రెండు సినిమాల్లో నటిస్తోంది. ప్రభాస్‌మారుతి కాంబోలో వస్తోన్న ది రాజాసాబ్, పవన్ కల్యాణ్ హరిహరవీరమల్లు సినిమాల్లో కనిపించనుంది. అయితే, షూటింగ్‌లతో బిజీగా ఉన్న నిధి తన అనుభవాన్ని సోషల్ మీడియాలో షేర్ చేసుకుంది. 'ఆర్టిస్టుల జీవితం పూర్తిగా సర్‌ప్రైజ్‌లతో నిండి ఉంటుందని.. కానీ వాటిలో కొన్ని గొప్ప అవకాశాలు కూడా ఉంటాయి. ఓకే రోజు రెండు పాన్ ఇండియా సినిమాల్లో నటించడం ఆనందంగా ఉంది. అంతేకాదు ఒకటి ఆంధ్రలో షూటింగ్ జరిగితే మరొకటి తెలంగాణ. ఒక్కరోజులో రెండు సినిమాలు.. రెండు రాష్ట్రాలు. నా పనిని మీ ముందుకు తీసుకొచ్చేందుకు ఎదురుచూస్తున్నా. ఆ తర్వాత గొప్ప వేడుక చేసుకుంటానని' అని నిధి ఎక్స్ (ట్విట్టర్)లో పోస్ట్ చేసింది. కాగా, మారుతి డైరెక్షన్ వస్తోన్న ది రాజాసాబ్ కోసం రెబల్ స్టార్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈనెల ప్రభాస్ బర్త్ డే రోజు అప్‌డేట్స్ ఉంటాయని నిర్మాత ఎస్‌కేఎన్ ఇప్పటికే కామెంట్స్ చేశారు. హారర్ రొమాంటిక్ కామెడీగా తెరకెక్కుతోన్న ఈ చిత్రం వచ్చే ఏడాది ఏప్రిల్‌లో థియేటర్లలో సందడి చేయనుంది.








Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.